# ఫామ్ హౌస్‌కు పరిమితమైన కెసిఆర్

7లో

ప్రతిపక్ష నాయకుల్లారా అసెంబ్లీలో మీ దూకుడు తగ్గించండి : మంత్రి పొంగులేటి




నేటి దినపత్రిక సూర్య 18వ వసంతంలోకి...

www.suryaa.com




ఆదివారం 22, డిసెంబర్ 2024 | 8 పేజీలు




# కొని తెచ్చుకుంటున్న రోగాలు..

## ప్రజల ఆరోగ్యంతో చెలగాటం...

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్ :** మండలం పరిసర ప్రాంతాల్లో పదికిపైగా మినరల్ వాటర్ ప్లాంట్‌లు ఉన్నాయి. వీళ్లంతా నిబంధనలకు విడ్డురంగానే వాటిని నిర్వహిస్తున్నారనే విమర్శలు విన్పిస్తున్నాయి. వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు మినరల్ వాటర్ పైన ఆ దిశగా ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదు.మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామంలో శుద్ధ జలం పేరిట కొందరు జోరుగా నీళ్ల వ్యాపారంతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో శుద్ధి నీటి వినియోగం ప్రజలకు నిత్యావసరమైంది. గ్రామాలలో ఎక్కువ మంది నేడు మినరల్ వాటర్‌నే తాగుతున్నారు. ప్రజల అవసరాన్ని ఆసరాగా తీసుకుంటున్న కొందరు వ్యాపారులు మినరల్ పేరుతో జనరల్ నీటిలో రసాయనాలు కలిపి సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది.

2వ పేజీలో...



# మిర్చి తోటలను పరిశీలించిన అధికారులు

## సూర్య కథనానికి స్పందన



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్ :-** గురువారం "నేటి దినపత్రిక సూర్య" లో ప్రచురితమైన "నిఘా నాస్తి.. నకిలీలు జాస్తి" అని కథనానికి అధికారులు స్పందించారు. వివరాల్లోకెళ్తే మండల పరిధిలోని మల్లారం నరసరావుపేట అన్నారు గూడెం గ్రామానికి చెందిన కొంతమంది రైతులు నకిలీ విత్తనాలతో నష్టపోయామని తమ సూర్య ప్రతినిధితో తమ ఆవేదన వ్యక్తం చేయగా రైతుల ఆవేదనను వార్త రూపంలో సూర్య దినపత్రిక ప్రచురించింది.దీంతో శనివారం స్థానిక వ్యవసాయ శాఖ అధికారి తాజుద్దీన్ తో కలిసి హార్టికల్చర్ ఆఫీసర్ జి నగేష్ మల్లారం,నరసరావుపేట గ్రామాల్లోని ఆరోపణలు వచ్చిన మిర్చి తోటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్చి తోటలపై వచ్చిన ఆరోపణల విషయమై తోటలను పరిశీలించి నివేదికను తయారు చేసి సోమవారం పై అధికారులకు అందజేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఈఓ సాయి,రైతులు ఉన్నారు.

2వ పేజీలో...

# టూరిజం పనులను సందర్శించిన ఖమ్మం జిల్లా డి.ఎఫ్.వో సిద్ధార్థ విక్రమ్ సింగ్

- తెలంగాణ రాష్ట్రంలోనే గొప్ప టూరిజం హబ్ కానున్న కనకగిరి గుట్టలు
- కుటుంబ సమేతంగా సందర్శించే విధంగా టూరిజం పనులు
- గొప్ప ప్రాముఖ్యత కలిగి ఉన్న ప్రదేశం కనకగిరి గుట్టలు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** ఖమ్మం జిల్లా సత్తుపల్లి డివిజన్ తల్లాడ రేంజ్ గట్టుగూడెం సెక్షన్, బ్రహ్మలకుంట బీట్ పరిధిలోని కనకగిరి గుట్టల్లో జరుగుతున్న టూరిజం పనులను ఖమ్మం జిల్లా ఫారెస్ట్ అధికారి డి.ఎఫ్.ఓ సిద్ధార్థ విక్రం సింగ్ తమ సిబ్బందితో కలిసి శనివారం సందర్శించారు. ముందుగా హస్తాల వీరన్న స్వామిని, నర్తకి మండపం, పల్లెల వీరభద్రస్వామి ఆలయం సందర్శించి పూజలు నిర్వహించారు. అనంతరం పులి గుండాల ను పరిశీలించారు. బెండలపాడు బ్యాంబో క్లస్టర్ ద్వారా వెదురుతో తయారు చేయించబడిన మినీ వాచ్ టవర్ ను కూడా సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. టూరిజం హబ్ ను సందర్శించడానికి వచ్చే పర్యాటకుల కోసం అటవీ ప్రాంతంలో వేస్తున్న గ్రావెల్ రోడ్డును స్వయంగా పరిశీలించి, పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన వేగంతో పూర్తి చేయాలని అక్కడున్న అధికారులను, సదర్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు.

2లో



# ఘోర రోడ్డు ప్రమాదం

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన్న సూపర్ ఎక్స్‌ప్రెస్ బస్సు

## ఒకరు మృతి.. ఇద్దరికి గాయాలు.

## ఐదు నిమిషాల్లో గమ్యం చేరుకునే లోపే మృత్యువు వెంటాడింది.

## ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆర్టీసీ డ్రైవర్లు.



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)** మండలపరిధిలోని సీతారాంపురం కాలనీ ప్రాథమిక ఉన్నత పాఠశాల సమీపంలో శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే మణుగూరు డిపో నుండి ఖమ్మం వెళ్తున్న టిఎస్ 28 టిబి 46 89 సూపర్ ఎక్స్‌ప్రెస్ బస్సు అతివేగంగా నడుపుతూ ముందు వాహనాన్ని ఓవర్టేక్ చేయడంతో ఆంధ్రా నుండి ఎటపాక గ్రామానికి చెందిన సాయిరాం, ఇద్దరు బాలికలు ద్విచక్ర వాహనం పల్సర్ బైక్ వైపు అశ్వాపురం వైపు వెళుతుండగా ద్విచక్ర వాహనాన్ని బస్సు బలంగా ఢీకొట్టంతో వాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గురికి ప్రమాదం జరిగింది.

2లో

# పరిష్కరించే నాధుడే లేడా?

## ఆరోపణలకు అడ్డాగా మారిన వెలుగు కార్యాలయం



2లో

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-** మండలంలో ఆరోపణలకు అడ్డాగా శ్రీలక్ష్మి మండల మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సమాఖ్య మారింది. రోజుకొక కొత్త ఆరోపణలతో అను నిత్యం వార్తల్లో నిలుస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఆర్థిక స్వాలంబన కల్పించాలనే ఉద్దేశంతో 1982లో డ్వాక్రా సంఘాలు కార్యరూపం దాల్చాయి.ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉన్న వారికి అందిస్తున్నారు.

# కొని తెచ్చుకుంటున్న రోగాలు..

మొదటి పేజీ తరువాయి

### వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు బిఐఎస్

వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) అనుమతి తప్పనిసరిగా ఉండాలి. తొలుత పంచాయతీ నుంచి అనుమతులు తీసుకోవాలి. అనంతరం ప్లాంట్లో నీటిని మైక్రోబయాలజీ, కెమిస్ట్ నిపుణులు పరిశీలించాక అక్కడి నీరు శుద్ధజలమే అని వారు ధ్రువీకరించాలి. ఆ తర్వాతే ప్రజలకు సరఫరా చేయడానికి వారికి అనుమతి ఇస్తారు. మరోవైపు ప్లాంట్ నిర్వహణలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలి. పిహెచ్‌స్థాయి పదికి తగ్గకుండా చూడాలి. ప్రతిరోజూ నీటిని సరఫరా చేసిన క్యాన్‌లను పోటాషియం పర్మాంగనేట్‌తో శుభ్రంచేయాలి. నీటిలో లవణ ఖనిజాలు వంటి మినరల్స్ ఎంతశాతం ఉన్నాయో చూసుకున్నాకే ఆ నీటిని విక్రయించాలి.కానీ గ్రామీణ ప్రాంతలో మాత్రమే ఇలాంటి ఏమి పట్టకుండా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ పర్మిషన్ కోసం కనీసం 20 లక్షలు నుండి 40 లక్షలు వరకు ఖర్చు అవుతుంది. కానీ ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా మినరల్ వాటర్ ప్లాంట్లను ఎదేచ్ఛగా నడుపుతున్నారు. తక్కువ ఖర్చుతో నాలుగైదు లక్షలుతో వాటర్ ప్లాంట్లను నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎవరు వస్తారని ధీమాతో ఎలాంటి పరిమిషన్ లేకుండా వాటర్ ప్లాంట్లను నిర్వహిస్తున్నారు.

### ప్రజల ఆరోగ్యంతో చెలగాటం

కొంత మంది వాటర్ ప్లాంట్ నిర్వాహకులు నేరుగా నీటిని సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణ వస్తున్నాయి. వాటర్ ప్లాంట్ కేంద్రాల్లో నీటిని శుభ్రపరచకుండానే సరపర చేస్తున్నట్టు తెలుస్తుంది. చాలా చోట్ల శుద్ధి చేయని నీటి క్యాన్లోనే నీళ్లను నింపుతూ ఇంటింటికి సరఫరా చేస్తున్నారు. రెండు, మూడు దశల్లో కడగాల్సిన నీటి డబ్బాలను కడగకుండానే ఆటో ట్రాలీలో ఉంచి వాటర్ నింపుతున్నారని తెలుస్తోంది. వాటిని హొటల్లో గృహ సముదాలకు సరఫరా చేస్తున్నారు. అక్కడ నీటిని వాడేలోపు మరోరోజు నిల్వ ఉండడంతో నీటిలో సూక్ష్మజీవులు ఉత్పన్నమై తాగిన వారికి ఆరోగ్యం దెబ్బతింటుంది. ఇప్పటికే వైద్య నిపుణులు మినరల్ వాటర్ తాగడంతో మోకాళ్ల నొప్పులు వస్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎన్నో సందర్భాల్లో తెలియజేస్తున్న పరిస్థితులు ఉన్నాయి. ఎంత మోతాదులో రసాయనాలు కలపాలో తెలియకపోవడంతో వారు చేసే తప్పిదాల వల్ల ప్రజలకు గొంతు కీళ్ల నొప్పులు శరీరం తేమ కూలిపోవడం, జీర్ణ వ్యవస్థకు సంబంధించిన వ్యాధులు వస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ యజమానులు ప్రజల ఆరోగ్యంతో చెలగటం ఆడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటర్ ప్లాంట్ల ద్వారా నాణ్యమైన నీరు ప్రజలకు అందే విధంగా చర్య తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

### అధికారుల నిఘా శూన్యం ..

అనుమతి లేని వాటర్‌ప్లాంట్లను అరికట్టడంలో అధికారుల నిఘా శూన్యం . అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు మినరల్ వాటర్ తాగడం వల్ల అనేక జబ్బులు కొనితెచ్చుకుంటున్నారు. డబ్బే ప్రధాన లక్ష్యంగాని ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ నిర్వాహకులను కట్టడి చేయాలని నీటి శుద్ధి ప్రక్రియ చేయకుండా నిర్వహిస్తున్న ప్లాంట్లను తనిఖీ చేసి బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నాణ్యత ప్రమాణాలను అతిక్రమించి నిర్వహిస్తున్న వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పరిష్కరించే నాధుడే లేడా?

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారో లేదో తెలియదు కానీ మహిళా సమాఖ్య కార్యాలయం మాత్రం అనేక ఆరోపణలతో ఇటీవల కాలంలో వార్తల్లో నిలుస్తుంది. మండల పరిధిలోని కొడవటి మెట్ట గ్రామానికి చెందిన వరపర్ల దుర్గ గత కొన్ని సంవత్సరాలుగా గ్రామ దీపిక గా తనను పనులు చేయించుకొని అక్టోబర్ నెలలో ఎటువంటి తీర్మానం, సమాచారం లేకుండా తొలగించినట్లు ఆమె తెలిపారు.తను విధులు నిర్వహించిన సమయంలో ప్రభుత్వం నుంచి వచ్చిన జీతభత్యాలను కూడా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆమె ఆరోపణ చేశారు.ముందస్తు సమాచారం లేకుండా తొలగించడం ఏమిటని ప్రశ్నించడానికి ఐకెపి కార్యాలయానికి వెళ్లి అడిగితే అసభ్య పదజాలంతో దూషిస్తూ,అసభ్యకరంగా ప్రవర్తించారని ఆరోపణలతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మండల సమైక్య కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏపిఎం,ఇద్దరు సిసిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండలరావు తెలిపారు.బ్యాంకులలో వన్ టైం సెటిల్మెంట్ చేసిన రుణాలలోను అవకతవకలు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి.ఇక స్త్రీ నిధి లోన్ అయితే అవతల వారి అవసరం బట్టి కొంతమంది వివోఎ,సీసీ లు ఇష్టారాజ్యంగా కొనసాగుతుందని మహిళ సంఘాలలోని సభ్యులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. కొంతమంది వివోఏలు గ్రూపులకు సంబంధించి లావాదేవీలకు సంబంధించిన పద్దులను ప్రతినెల రాయకుండానే లోన్ మంజూరు సమయంలో ప్రతి నెల పద్దులు రాసినందుకు అని చెప్పి వేల రూపాయలు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.కొన్ని తీర్మానాలు లేకుండానే పొదుపులోని నగదును,రుణం అకౌంట్ లోకి మళ్ళించడం,తీర్మానాలు లేకుండానే తమను ప్రశ్నించిన వారిని తొలగించడం లాంటి ఘటనలు అనేకం జరుగుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి.తమకు వ్యతిరేకంగా ఉండే వారిని కొన్ని గ్రామాలలో తమకు అనుకూలంగా నడుచుకున్న వారినే వివోఏలుగా కొనసాగిస్తారని,ఎదురు తిరిగి ప్రశ్నిస్తే గ్రామస్తులను సైతం తొలగించి,పక్క మండలాల్లో నివసించే వారిని సైతం తీసుకొచ్చి వివోఏ లో కొనసాగిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.గ్రూపులోని సభ్యులు లేకున్నా ఫోర్జరీ సంతకాలతో రుణాలను తీసుకుంటున్నారనే ఆరోపణలో ఉన్నాయి.ఫోర్జరీ సంతకాలతో రుణాలు మంజూరు చేసే విషయంలో సిసి,విఓఏల పాత్రతో పాటు బ్యాంకుల సిబ్బంది పాత్ర కూడా ఉందని మహిళలు అంటున్నారు.ఇలా రోజుకొక కొత్త ఆరోపణలతో మండలంలోని శ్రీ లక్ష్మి మహిళా సమాఖ్య కార్యాలయం వార్తల్లో నిలుస్తుంది.వెలుగు కార్యాలయంలో ఐకెపి సిబ్బందిపై వస్తున్న ఆరోపణలు పరిష్కరించే వారే లేరా?నిజాలను నిగ్గు తెల్చే వారు ఎవరు? అని మండలప్రజలు చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి శ్రీలక్ష్మి మండల సమైక్య కార్యాలయం పై వస్తున్న ఆరోపణలపై వాస్తవాలను వెలుగు తీయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# టూరిజం పనులను సందర్శించిన ఖమ్మం జిల్లా డి.ఎఫ్.వో సిద్ధార్థ విక్రమ్ సింగ్





మొదటి పేజీ తరువాయి

అనంతరం డీ.ఎఫ్.వో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తల్లాడ రేంజ్ పరిధిలో ఉన్న కనకగిరి హిల్స్ ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ముందుకు రావడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా కనకగిరి గుట్టల్లో ఉన్న అద్భుత ప్రదేశాలను టూరిజం హబ్ గా తయారుచేసి స్వదేశీ పర్యటకులతో పాటు విదేశీ పర్యటకులను కూడా ఆకర్షించే విధంగా పనులను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కనకగిరి గుట్టల్లో అద్భుతమైన జలపాతాలు, పులిగుండాల ప్రాజెక్టు, కాకతీయుల కాలంలో నిర్మించిన రాతి కోట, 365 రోజులు నీళ్లు ఉండే కోనేరు, ఏనుగుల బావి, పసుపు బావి, ఇలా అనేక ప్రాచున్యం పొందిన కట్టడాలు ఈ ప్రాంతంలో ఉన్నాయన్నారు. ఇంత గొప్ప ప్రాముఖ్యత కలిగి ఉన్న ఈ ప్రదేశం త్వరలో రాష్ట్రంలోనే గొప్ప పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నారు. అలాగే పర్యాటకులు ఒకరోజు బస చేసేందుకు కూడా అటవీ ప్రాంతంలో హిల్స్ ఏర్పాటు చేసేందుకు కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఫారెస్ట్ రేంజ్ అధికారి ఉమా, గట్టుగూడెం డిప్యూటీ రేంజర్ సురేష్, బీట్ ఆఫీసర్ లావణ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం



టూవీలర్ నడుపుతున్నటువంటి సాయిరాం కి తలకి బలంగా గాయం కావడంతో మెదడు నుండి రక్తస్రావం కావడంతో స్పృహ కోల్పోయాడు. మోక్షజ్ఞ, తపస్వి ఇద్దరికీ స్వల్ప గాయాలు అయినట్లు స్థానికుల తెలిపారు. ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ సంకీర్తన సిపిఆర్ ద్వారా ప్రాణం కాపాడటానికి విశ్వప్రయత్నం. అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారిగా పని చేస్తున్నటువంటి డాక్టర్ సంకీర్తన అదే బస్సులో ఆమె ప్రయాణించటం సంఘటన స్థలంలో క్షతగాత్రుని ప్రాణం కాపాడటానికి ఆమె సిపిఆర్ ద్వారా ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని ఆమె అన్నారు. తలకి వెనకవైపు బలమైన గాయం కావడంతో ఆయన ప్రాణాలు కోల్పోయి ఉండవచ్చు అని డాక్టర్ సంకీర్తన తెలియజేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న అశ్వాపురం సిఐ. స్థానికుల సమాచారం మేరకు వాహన ప్రమాదం జరిగిన ప్రాంతానికి తన సిబ్బందితో హుటా హుటిన చేరుకొని ఘటన స్థలాన్ని పరిశీలించి మృతి చెందిన సాయిరాం మృతదేహాన్ని 108 వాహనం ద్వారా మణుగూరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు ఇద్దరు బాలికలను మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గమ్యం చేరుకునే లోపే సాయిరామ్ ని మృత్యు వెంటాడింది. ఆంధ్ర రాష్ట్రానికి చెందిన ఎటపాక గ్రామంలో నుండి అశ్వాపురం మండల పరిధిలో చింతిరియాల గ్రామంలో బొడ్రాయి పండుగకు బంధువులు ఆహ్వానం మేరకు తమ బంధువుల ఇద్దరు కూతుర్లను తీసుకొని బొడ్రాయి వేడుకలకు బయలుదేరాడు. మరో ఐదు నిమిషాలలో గమ్యం చేసురుకునే క్రమంలో ఆయనను మృత్యువు వెంటాడటం విషాదకరమని స్థానికులు బంధువులు కన్నీరు మున్నేరుగా రోదించారు. ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యమే సాయిరాం ప్రాణాలు కోల్పోయాడు. ప్రజల ప్రాణాలతో చెలగాటమడుతున్న ఆర్టీసీ డ్రైవర్లు. మణుగూరు డిపోకు చెందిన ప్రైవేట్ బస్సులను కాంట్రాక్ట్ వాహనాలు నడిపే డ్రైవర్ అతివేగంగా నిర్లక్ష్యంగా, నడపడమే ఈ ప్రమాదానికి ప్రధాన కారణం అని స్థానికులు ఆరోపిస్తున్నారు. అభద్రతంగా ప్రైవేట్ బస్ కాంట్రాక్టర్ కార్మికులు వాహనాలను నడపడం వలన గతంలో ఇదే డిపోకు చెందిన డ్రైవర్లు వాహనాలను మితి మీరిన వేగంతో డ్రైవింగ్ చేయడంతో వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నటువంటి సంబంధిత డ్రైవర్ల పై కఠినమైన, శిక్షలు విధించకపోవడం, ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై మండల ప్రజలు మండి పడుతున్నారు.

# స్వర్గీయ యార్లగడ్డ స్థాపించిన కారు యూనియన్‌లో నూతన కమిటీ



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** సిపిఐ పార్టీ లో విప్లవ కారుడు, ఉద్యమాలలో మడెం తిప్పని మహా నాయకుడు ప్రజల కోసం అహుతి అయిన అమరుడు తుది శ్వాస వరకు ప్రజా సంక్షేమనికి పాటుపడిన విప్లవ జ్యోతి స్వర్గీయ యార్లగడ్డ భాస్కరరావు స్థాపించిన సిపిఐ పార్టీ అనుబంధ సంస్థ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భారత్ కార్ యూనియన్ అని నామకరణం చేసి 2018 వ సంవత్సరంలో స్థాపించిన విషయం తెలిసిందే కాగా అనారోగ్యంతో అకాల మరణం చెందిన యార్లగడ్డ భాస్కర్ రావు మరణానంతరం మరుగునపడిన భారత్ కార్ యూనియన్ ను యార్లగడ్డ స్ఫూర్తితో శనివారం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వర్గీయ యార్లగడ్డ భాస్కరరావు చిత్రపటానికి నివాళులు అర్పించి నూతన కమిటీని ప్రారంభించారు. ఈ నూతన కమిటీ ఎన్నికలో భాగంగా కారు సీనియర్ అధ్యక్షులు గా జంగా రఘు, ఉపాధ్యక్షులుగా సయ్యద్ సాదిక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా తంగేళ్ల ముడి ప్రసాద్, గౌరవ సలహాదారుగా ఎడవల్లి కుమార్, కోలా నవీన్ లను యూనియన్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఇల్లందులో ఉత్తమ గృహాల పరిశీలన



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు ఏరియా లో సింగరేణి దినోత్సవం సందర్భంగా ఓల్డ్ కాలనీ, జెకె కాలనీ లోని సింగరేణి అధికారుల, ఉద్యోగుల క్వాటర్స్‌లను శనివారం ఏరియా ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ ధనుంజయరెడ్డితో పాటు కమిటీ సభ్యులు, డిప్యూటీ స్టేట్ ఆఫీసర్ శివ వీరకుమార్, ఎస్సీ సివిల్ వెంకటేశం, సీనియర్ పిఓ అజయ్ సందర్శించారు. ఈ సందర్భంగా హరిత గృహాలు ఎంపిక కోసం క్వాటర్ల ఆవరణలో పెంచుతున్న మొక్కలు పచ్చదనం ఆహ్లాదకరమైన వాతావరణం తలపించే విధంగా తీర్చిదిద్దిన గృహాలను పరిశీలించి పర్యావరణహితంగా పచ్చదనంతో కళకళ లాడే ఉద్యోగుల క్వాటర్లను ఎంపిక చేసారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు డిసెంబర్ 23 నిర్వహించే సింగరేణి దినోత్సవం రోజున బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# యువకుడిపై దాడి..

### తీవ్రగాయాలతో హాస్పిటల్ కు తరలింపు...



**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్‌న్యూస్)** – కొత్తగూడెం మున్సిపాలిటీపరిధిలో బూడిదగడ్డ కు చెందిన ఓ వ్యక్తి పై అదే ఏరియా కు చెందిన ఇద్దరు యువకులు ఇనుప రాడ్ తో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన శనివారం జరిగింది...స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... బూడిదగడ్డకు చెందిన షర్ఫుద్దీన్ ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అదే ఏరియాకు చెందిన ఇమ్రాన్, షాకీర్ లు మధ్యాహ్నం సమయం లో షర్ఫుద్దీన్ భోజనానికి ఇంటికి వస్తున్న క్రమంలో బూడిద గడ్డ మజీద్ సమీపంలో జిల్లా ఎస్పీ కార్యాలయ కూతవేటు దూరంలోనే అటకయించి ఇనుప రాడ్ తో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన అతనిని చుట్టుపక్కల వారు సకాలంలో స్పందించి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్ళి చికిత్స ను అందించారు. ఈ ఘటనపై పట్టణంలో 3 వ టౌన్‌లో బాధితుడి బంధువులు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. 3వ టౌన్ పోలీసులు ఈ ఘటనపై విచారణ చేపట్టారు.తరుచుగా పట్టణంలో ఇటువంటి ఘటనలు చోటు చేసుకోవడం పై స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి సంఘటనలు జరుగకుండా పోలీసు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బిజెపి పార్టీ బూత్ కమిటీ ఎన్నిక



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)**– బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామ పంచాయితీ 212బూత్ కమిటీ అధ్యక్షురాలుగా బీజేపీ సీనియర్ నాయకురాలు, మాజీ వార్డ్ మెంబర్ ఏనుగుల పద్మ, ఉపాధ్యక్షురాలుగా ఇంటూరి జ్యోతినీ శనివారం బీజేపీ కార్యకర్తలు ఎన్నుకోని సన్మానించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు భూక్యా సీతారాం నాయక్, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గుగులోత్ బాలునాయక్, మండల అధ్యక్షులు బీరకా సాయిశ్రీను, మండల ప్రధాన కార్యదర్శి కోడెబోయిన రవి పటేల్, బీజేపీ మండల నాయకులు గనిబోయిన శ్రీను, ఇంటూరు వేణుగోపాల్ రెడ్డి, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### పార్టీలకు అతీతంగా సంబరాలు..






**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి అభిమానులు, శ్రేయోభిలాషులు, సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో హాజరై జగన్ జన్మదిన కేకును కట్ చేసి టపాసులు పేల్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ పార్టీ అయినా కావచ్చు కానీ వైయస్ జగన్మోహన్ రెడ్డి అభిమానులుగా సంబరాలు చేసుకున్నామన్నారు. అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జగనన్న అభిమానులు మర్సకట్ల లాలు, పరంకుశం రాజా, చల్లా రమేష్, ఇనపనూరి రాంబాబు, భూక్యా చెన్నయ్య, యాదాల జమలయ్య, బాణావత్ బీముడు, రుంజా శ్రీను, చేపూరి భాస్కరరావు, పర్సా నాగప్రసాద్, పూడూరు శివ, దుబ్బాకుల రాము, వీరబోయిన నాగేశ్వరావు, షేక్ మస్తాన్, చల్లా లక్ష్మణరావు, వడ్డేబోయిన చెన్నారావు, లాకావత్ శ్రీను, నీలం నరసింహారావు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండించిన బొజ్జ రమేష్



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** – పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశ్య జ్యోతి, బిఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన అవమానకర వ్యాఖ్యల ను అశ్వారావుపేట నియోజకవర్గ మాల మహానాడు కన్వీనర్ బొజ్జ రమేష్ శనివారం ఒక ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ రాజ్యాంగ విలువలు లేనటువంటి కొంతమంది దుర్మార్గులు పార్లమెంటు సభలో ఉండడం పట్ల పార్లమెంటు విలువలు దిగజారిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ రూపకర్త పై బి ఆర్ అంబేద్కర్ ట్రై చేసిన అవమానకర వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని అంబేద్కర్ పాదాల సాక్షిగా క్షమాపణ చెప్పాలని కన్వీనర్ ఈ క్రమంలోనే పదవులు నుండి వెంటనే తొలగించాలని బజ్జా రమేష్ డిమాండ్ చేశారు.

# ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీగా బండారు నాగేశ్వరరావు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**– ఐఎన్ టియూసి ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఉన్న బండారు నాగేశ్వరావును ఐఎన్ టియుసి ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్కే మహబూబ్ ఆధ్వర్యంలో ఐఎన్ టియూసి సెక్రటరీ జనరల్ తెలంగాణ మినిమం వేజెస్ కమిటీ చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం త్యాగరాజు ఆశీస్సులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యవేక్షణలో బ్రాంచ్ సెక్రటరీగా పదోన్నతి ఇచ్చినందుకు గాను బండారు నాగేశ్వరావు ధన్యవాదాలు తెలిపారు. పదోన్నతి పత్రాన్ని ఐఎన్ టియుసి ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జే వెంకటేశ్వర్లు వర్క్ షాప్ డిజిఎం నాగరాజ్ కు అందజేశారు. ఈ సందర్భంగా బండారు నాగేశ్వరావు మాట్లాడుతూ అందరితో కలిసి సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తోడ్పడుతూ ఐఎన్టిసి యూనియన్ ను బలోపేతం చేస్తానని ఆయన అన్నారు. బ్రాంచ్ సెక్రటరీగా పదోన్నతి లభించేందుకు కృషి చేసిన వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ ఫిట్ సెక్రెటరీ మధు, ఎస్ ప్రదీప్ మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి..

### శబరిగిరీశుడి దర్శనానికి పయనం..





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– మండల కేంద్రంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప మాల ధరించిన స్వాముల ఇరుముడి కార్యక్రమం శనివారం వైభవంగా జరిగింది. అయ్యప్ప దీక్ష మందిరానికి చెందిన అయ్యప్ప స్వాములు ఇరుములతో శబరిమల యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గురుస్వామి దోసపాటి రాంబాబు, ఆలయ అర్చకులు సాయి శర్మ స్వామి భక్తిశ్రద్ధలతో ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. శబరిమల యాత్ర సందర్భంగా స్వాముల కుటుంబ సభ్యులు, బంధువులు ఆలయానికి పెద్ద ఎత్తున తరలి రావడంతో ఆలయం కిక్కిరిసిపోయింది. అనంతరం స్వాములకు పాదాభివందనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులు, స్వాముల బంధువులు, స్వాములకు అయ్యప్ప దీక్ష మందిర స్వాములు సద్దిని ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వాముల సేవలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, శ్రీ బాలాజీ ఆలయ మాజీ చైర్మన్ వనమా గాంధీ, భారతి దంపతులు పాల్గొని స్వాముల ఆశీర్వచనం తీసుకున్నారు.

# శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీఐ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

### సద్వినియోగం చేసుకోండి : బి.విక్రమ్ సింగ్



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)**– ఇల్లందులోని సిపిఎం కార్యాలయం వద్ద ప్రతినెల మూడవ శుక్రవారం నిర్వహించే మ్యాక్సీ విజన్ సూపర్ స్పెషాలిటీ ఐ ఆస్పత్రి వారి ఉచిత కంటి పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని క్యాంపు కోఆర్డినేటర్ బి.విక్రమ్ సింగ్ పిలుపునిచ్చారు.శనివారం ఇల్లందులో జరుగుతున్న సిపిఎం మూడవ జిల్లా మహాసభల సందర్భంగా 24 కమిటీ హాల్ లో నిర్వహించిన ఉచిత కంటి అవగాహన వైద్య శిబిరంలో 120 మంది హాజరయ్యారు అని తెలిపారు.120 మందిలో 45 మందికి కళ్ళజోళ్ళు అవసరమయ్యాయని, మరో ఐదుగురికి కోయకండ వ్యాధి సర్జరీ అవసరమైందని తెలిపారు. దేశ మొత్తం మీద శరత్ మాక్సి విజన్ 30 సూపర్ స్పెషాలిటీ ఐ ఆస్పత్రులు ఉన్నాయని తెలిపారు. తమ ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు పొందిన వారికి ఒక కార్డు ఇస్తామని ఈ కార్డు ద్వారా ఖమ్మంలోని తమ ఆసుపత్రికి వస్తే కన్సల్టింగ్ ఫీజు లేకుండా మందులు కళ్ళ జోళ్ళు కొను క్కోవ లసి ఉంటుందని, ఈ ఖరీదు లో డిస్కౌంట్ ల భి స్తుం ద ని తెలిపారు. ఆరోగ్యశ్రీ లేదా వైట్ రేషన్ కార్డు ఉన్న వారికి, జర్నలిస్టులకు, విశ్రాంతి ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఉన్నవారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేసి మందులు కళ్ళజోళ్ళు ఉచితంగా అందజేస్తామని తెలిపారు. ప్రతి నెల నిర్వహించే తమ ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని కంటి సమస్యలను నివారించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్తో మెట్రిస్టు కండిదేవేందర్, ప్రశాంత్, కౌన్సిలర్ శ్రీకాంత్ సహాయకులు ఎస్కే పాషా తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం.. రేవంత్ రెడ్డి సర్కార్.. దొందు దొందే

### కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

### బీఎస్పీ పార్టీ భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులుకొండ చరణ్



**భద్రాచలం సూర్య( మేజర్‌న్యూస్)**– గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన,రేవంత్ రెడ్డి సర్కార్ పరిపాలన దొందు దొందే అని బీఎస్పీ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు కొండ చరణ్ అన్నారు. భద్రాచలం ఐటీడీఏ కార్యాలయం ఎదుట కాంట్రాక్టు ఉపాధ్యాయులు (సిఆర్‌టిలు) తమ సమస్యలు పరిష్కరించాలంటూ చేస్తున్న నిరాహార దీక్ష రెండో రోజుకు చేరుకుంది. ఈ నేపథ్యంలో బీఎస్పీ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు కొండ చరణ్, బిఎస్.పి పార్టీ నాయకులు నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడారు.కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న ఆరు నెలల జీతాలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.గతంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం సిఆర్టి ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని మోసం చేసిందని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడ ఎన్నికల్లో అనేక హామీలను సి ఆర్ టి లకు ఇచ్చి ఓట్లు వేయించుకొని అధికారం చేపట్టి సిఆర్టి ల సమస్యలను పరిష్కరించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని విమర్శించారు. సమాజంలో మానవతా విలువలు, విద్యను బోధించే ఉపాధ్యాయులకు ఆరు నెలలకు అయినా జీతాలు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాలు చేసినప్పటికీ కూడా దాన్ని ఏమాత్రం ప్రభుత్వం పట్టించుకోకుండా సి ఆర్ టి ఉపాధ్యాయులతోటి వెట్టిచాకిరి చేయించు కుంటున్నార న్నారు. ఇదే కొనసాగితే భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం కూలి పోవడం ఖాయమన్నారు. తక్షణమే ప్రభుత్వ గిరిజన ఆశ్రమం పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని మినిమం టైం స్కేల్ హైకోర్టు తీర్పు మేరకు వర్తింపజేయాలని, 61 సంవత్సరాల వరకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.అదేవిధంగా ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు అందించాలని,ఆరు నెలలుగా అందని వేతనాలు వెంటనే చెల్లించాలని, గత ఐదు సంవత్సరాలుగా రెన్యువల్ కానీ తెలుగు, హిందీ భాష పండితుల కాంట్రాక్టు ఉపాధ్యాయుల వెంటనే రెన్యువల్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిఆర్‌టిలు చేస్తున్న ఉద్యమం న్యాయమైన ఉద్యమమని ఈ పోరాటానికి బహుజన సమాజ్ పార్టీ నిరంతరం అండగా ఉంటుందని తెలిపారు.

సూర్య www.suryaa.com
ఆదివారం 22, డిసెంబర్ 2024

# భారత దేశ నిర్మాణంలో కమ్యూనిస్టు పార్టీ పాత్ర కీలకం




### వందేళ్ల సిపిఐ పండుగకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి
### ప్రతి నియోజకవర్గంలో భారీ భహిరంగ సభకు ప్రణాళిక
### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** స్వతంత్ర పోరాటం నుంచి పురుడు పోసుకున్న కమ్యూనిస్టు పార్టీ స్వతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని, స్వతంత్ర అనంతరం భారత దేశ నిర్మాణంలోనూ కీలక భూమిక పోషించిందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. శనివారం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని దారా ఫంక్షన్ హాల్ లో జరిగిన కొత్తగూడెం టౌన్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండలాల స్థాయి కార్యవర్గ సభ్యుల సమావేశానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. సిపిఐది వందేళ్ల సుదీర్ఘ పోరాట చరిత్ర అని, భారీ నీటి ప్రాజెక్టుల నిర్మాణం, బ్యాంకుల విలీనం, ప్రభుత్వ రంగ సంస్థల ఏర్పాటులో సిపిఐ కీలక పాత్ర పోషించిందని, అదే క్రమంలో పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను ఎండగడుతూ ప్రజల పక్షాన పోరాడుతోందన్నారు. శత వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో గ్రామ గ్రామాన ఉత్సావాలి జరిపేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 26న జిల్లా వ్యాపితంగా జెండావిష్కరణలతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో బస్తీల్లో పెద్దఎత్తుల ఉత్సవాలు జరపాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో భారీ భహిరంగ సభలు నిర్వహించబోతున్నామని, జిల్లా స్థాయి బహిరంగ సభ జనవరిలో ఐదు లక్షల మందితో నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఈనెల 30న నల్గొండలో భారీ భహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముగింపు సభ 2025 డిసెంబర్ 25న ఖమ్మంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చంద్రగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్ రావు, సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శులు వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, కందుల భాస్కర్, రత్నకుమారి, ఫహీమ్, పోలమూరి శ్రీను, మాతంగి లింగయ్య పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లో గౌడులకు న్యాయం చేయండి



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గౌడుకులస్తులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు కల్పించాలని ఏజెన్సీ గౌడుకుల హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు నరాటి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఇల్లందు మండలం పోలారం లో గౌడుసంఘం మండల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు గా శాసన సభ లో సి ఎం రేవంత్ రెడ్డి గౌడుకులస్తులకు రాజ్యాంగ చట్టం మేరకు ఎస్టీ కుల దృవీకరణ పత్రాలు జారీ చేయాలని. ప్రభుత్వ సంక్షేమ పడకాలు అమలు చేయాలని కోరినప్పటికీ గత ప్రభుత్వం పట్టించు కొలేదన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గౌడులకు కుల వృత్తి చేసేందుకు సొసైటీలు ఏర్పాటు చేయాలని. ప్రభుత్వ సంక్షేమ పడాకాలు వర్తింప చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాపితంగా గౌడు కులస్తుల ను ఐక్యం చేసేందుకు. హక్కుల పరిరక్షణ కు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ సభలు సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడు కుల హక్కుల పరిరక్షణ కమిటీ నాయకులు ఉమ్మగాని సత్యం, బస్వ వెంకటేశ్వర్లు,బత్తిని రామ్మూర్తి, శ్రీరామ్ కోటయ్య, యాసారపు తిరుపతి, రేసు ఏల్లయ్య, బత్తిని సాయన్న, రాంమూర్తి, పబ్బు శ్రీను, సట్ల సంపత్, ముఖ్య సలహా దారులు కొత్త వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తాడి చెట్టు పైనుండి పడి తీవ్ర గాయాలు



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) :** మండలపరిధిలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు కొండ వీరయ్య గౌడ్ ప్రమాదవశాత్తు తాడిచెట్టు పైనుండి అదుపుతప్పి కింద పడిపోవడంతో ఈ ప్రమాదంలో తన రెండు కాళ్లు విరిగిపోయాయి. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న బంధువులు మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్ ద్వారా భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కిడ్నీ వ్యాధి బాధితుల సంఖ్య నానాటికి పెరుగుతోంది

### మండల కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చెయ్యండి
### సిపిఐ ఆధ్వర్యంలో డాక్టర్ వెంకటేశ్వర్లు కు వినతి పత్రం



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల అవసరార్థం డయాలసిస్ సెంటర్ ను అత్యవసరంగా ఏర్పాటు చేయాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు కు వినతిపత్రం అందచేశారు.ధర్నా ను ఉద్దేశించి సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ మాట్లాడుతూ జూలూరుపాడు మండలంలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల సంఖ్య నానాటికి పెరుగుతుందని, మండలంలోని కొన్ని గ్రామాల్లో కిడ్నీ వ్యాధి సమస్యలతో ప్రజలు అధిక సంఖ్యలో బాధపడుతున్నారని తెలిపారు. చిన్న పెద్ద అనే తేడా లేకుండా కిడ్నీ సమస్యతొ జీవనం సాగిస్తూ మృత్యుతో పోరాడుతున్నారని పేర్కొన్నారు. నెల వ్యవదిలో అనంతారం గ్రామంలో కిడ్నీ వ్యాధితో ముగ్గురు చనిపోవడం జరిగిందని,విరంతా కిడ్నీ వ్యాధికి దయాలసిస్ కొరకు కొత్తగూడెం,ఖమ్మం,వరంగల్ దూరప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అంత దూరం వెళ్ళినా బెడ్ లు దొరికే పరిస్థితి లేదని,దీంతో సరైన సమయానికి డయాలసిస్ అందక చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తుల సమస్యను దృష్టిలో ఉంచుకొని తక్షణమే జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండేపిన్ని వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా,సిపిఐ నాయకులు వల్ల మల్ల సామేలు,ఎస్కె చాంద్ పాషా,యల్లంకి మధు,కంపసాటి నాగేశ్వరరావు, బడుగు వీరస్వామి, గార్లపాటి శివకృష్ణ, పాలెపు ప్రభాకర్, నిమ్మటూరి లచ్చయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ త్రివేణి పాఠశాలలో ఘనంగా జరుపుకున్న గణిత శాస్త్ర దినోత్సవం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –** పట్టణం లోని దమ్మపేట సెంటర్లో గల త్రివేణి పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవమును శనివారం అత్యంత ఉత్సహంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి. నేతాజీ ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణాన్ని పాఠశాలలో గణితమును బోధించే ఉపాధ్యాయులు అయినటువంటి గంగాధర్, ప్రభాకర్, రామకృష్ణ, సృజన, వాణి గార్లు అత్యంత సుందరంగా గణిత శాస్త్ర నమూనాలతో అలంకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పాఠశాల సి ఆర్ ఓ కె. మురళి కృష్ణ రామానుజన్ చిత్రపటానికి పూలమాలంకరణ చేసి ఘనంగా అంజలి ఘటించారు. పాఠశాలలోని గణిత ఉపాధ్యాయులు అందరూ పూలతో గణ నివాళి అర్పించారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులందరికీ విజ్ఞాన ప్రశ్నావళి,చిత్రలేఖనం, గణిత నమూనా సంబంధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేసారు. అనంతరం పాఠశాలలో గణిత శాస్త్రమును బోధించే ఉపాధ్యాయులకు గణ సన్మానం చేసారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, సిఆర్ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ, గణిత శాస్త్ర ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల కిడ్స్ ఇంచార్జ్ జి. కవిత, క్యాంపస్ ఇంచార్జ్ సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్కాట్స్ అండ్ గైడ్స్ వలన బాల బాలికలకు సేవా గుణం దేశభక్తి పెంపొందితుంది

### సామాజిక వేత్త డాక్టర్ సతీష్ ఖండేల్వాల్




**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** స్కాట్ అండ్ గైడ్స్ శిక్షణ వలన బాల బాలికలకు చిన్నప్పటినుండే ప్రాథమిక పాఠశాల స్థాయి నుండి దేశభక్తి,సేవా గుణం పెంపొందుతుందని సంఘసంస్కర్త సామాజికవేత్త గాయత్రి పరివార్ డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని తెలంగాణ స్కూల్ ప్రాంగణంలో జిల్లా స్కాట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ ఎం శ్రీనివాస్ పర్యవేక్షణలో శిక్షణ సిబ్బంది ఎం మోహన్‌రావు, ఎల్ఓసి లీడర్ ఆఫ్ కోర్స్ ఎం గిరిజాదేవి, ఎం భారత్ మాత, సాయి,నిరంజన్,భాస్కర్,కృష్ణ, సుధాకర్‌లు వారం రోజుల పాటు శిక్షణ ఇచ్చారని ఈ శిక్షణలో తాను సైతం శిక్షణ పొందానని డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ తెలిపారు. ఈ శిక్షణలో పొందిన అనుభవాన్ని తాను జిల్లాలలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు విద్యార్థులకు అవగాహన కలిగించి అన్ని ఉన్నత పాఠశాలలో స్కాట్ అండ్ గైడ్స్ యూనిట్స్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. స్కాట్ అండ్ గైడ్స్ ఉద్దేశం నిజాయితీగల పౌరులను పాఠశాలల స్థాయి నుండి దేశభక్తి దైవ భక్తితో కూడిన సేవ చేసే భావం కలిగించాలని నిత్య జీవన నైతిక విలువలు, మానవులతో పాటు, జంతువులను, పర్యావరణ పరోపకార పనులు సాంఘిక సంక్షేమ కార్యక్రమాలతో కూడిన సేవ చేసే తత్వాన్ని పిల్లలు పెంపొందించుకుంటారని, సేవాభావంలో ప్రతిఫలం ఆశించకుండా ఉండే విధంగా తయారయ్యే గుణం ప్రాప్తిస్తుందన్నారు.

# సీఎం కప్ క్రీడలలో గుండాల గురుకుల విద్యార్థుల ప్రతిభ




**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 20న పాల్వంచలో జరిగిన జిల్లాస్థాయి సీఎం కప్– 2024 క్రీడలలో గుండాల గిరిజన గురుకుల కళాశాల,పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ తో ఫుట్బాల్ పురుషుల విభాగంలో ద్వితీయ స్థానం, పురుషుల బ్యాట్మెంటన్ సింగిల్స్ లో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శనివారం కళాశాల ప్రిన్సిపల్ విప్పా సత్యనారాయణ, పాఠశాల ప్రిన్సిపల్ ఇస్లావత్ సురేష్, వైస్ ప్రిన్సిపల్ రామచందర్ రావు, జ్యోష్ణ,కళాశాల పిడి పోరిక బాబురావు,పాఠశాల పి ఈ టి బుచ్చయ్య, కళాశాల,పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# ఆర్టీసీ బస్సు నడపాలని మంత్రికి వినతి

**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** ఇల్లందు నుండి వయా శెట్టిపల్లి మీదుగా గుండాల మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సు నడపాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియోజకవర్గంలో అత్యంత మారుమూల ప్రాంతమైన గుండాల మండల కేంద్రానికి ఇల్లందు నుండి వయా శెట్టిపల్లి మీదుగా ఆర్టీసీ బస్సు నడిపించాలని దీంతో సుమారు 15 గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం సులభతరం అవుతుందన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి సంబంధిత శాఖ అధికారులకు త్వరలో బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో గుండాల ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## వేగా జ్యువెలరీ ఎగ్జిబిషన్ కమ్ సేల్ ప్రారంభించిన -మేయర్



ఖమ్మం టౌన్. సూర్య న్యూస్

ఖమ్మం నగరంలోని హెూటల్ గ్రాండ్ గాయత్రి నందు ఈరోజు ఏర్పాటు చేసిన వేగా జ్యువెలరీ ఎగ్జిబిషన్ కమ్ సేల్ను ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజరాంబ్రహ్మం గార్లు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనాణ్యమైన బంగారము వెండి ఆభరణమలను అందిస్తూ అందరి ఆదరభిమానాలు పొందిన వేగా జ్యువెలర్స్ ప్రత్యేకమైన డైమండ్ మరియు బంగారు ఆభరణాల అమ్మకలను ఖమ్మం లో గ్రాండ్‌టెస్ట్ వెడ్డింగ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్ కమ్ సేల్ ఏర్పాటు చేసినందుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు ఈ రెండు రోజులు (21వ 22వ తేదీలలో మాత్రమే)జరిగే ఎగ్జిబిషన్ను ఖమ్మం నగర,పరిసరప్రాంతాలలోని ప్రజలు లక్కీ డ్రా విజేత గోల్డ్ కాయిన్ గెలుచుకునే అవకాశం సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు 50 డివిజన్ కార్పొరే టర్ రాపర్తి శరత్ కుమార్,వేగా యాజమాన్య, సిబ్బంది ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):

మండలం లోని చిరునోముల గ్రామంలో శుక్రవారం రాత్రి సత్యనారాయణ, మెట్టల నాగ రాజు గురుస్వాముల ఆధ్వర్యంలో ఆముదాల నగేష్ కన్యస్వామి అయ్యప్ప పడిపూజ భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామికి అరటి బోధలతో గుడిని నిర్మించి పంచామృత అభిషేకాలు, కలశ పూజతో పాటు ప్రత్యేక పూజలు చేశారు.అయ్యప్ప మాలదారుల ఆటపాటలతో అయ్యప్ప నామస్మరణతో ఆ ప్రాంతం మార్మోగింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులు,భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## త్రివేణి పాఠశాలలో ఘనంగా మ్యాథ్స్ ఎగ్జిబిషన్









ఖమ్మం (సూర్య బ్యూరో):

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో మ్యాథ్స్ ఎగ్జిబిషన్ జరిగింది. డిసెంబర్ 22వ తేదీన జాతీయ గణిత శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివేణి పాఠశాలలో జరుగుతున్న మ్యాథ్స్ ఫెస్ట్ లో భాగంగా ఈరోజు మ్యాథ్స్ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగింది. ఈ ఎగ్జిబిషన్లో విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన అనేక రకాలైన వర్కింగ్ మోడల్స్ ని ప్రదర్శించారు పైథాగరస్ సిద్ధాంతాన్ని వివరిస్తూ, వర్గములను వర్గమూలాలను, ఘన దీర్ఘ సమీకరణాల యొక్క మూలాలు వివరణలతో కూడిన వివిధ రకాలైన వర్కింగ్ మోడల్స్ ను విద్యార్థిని విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించడం జరిగింది. 350 పైగా విద్యార్థులు ఈ గణిత శాస్త్ర ప్రదర్శనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కృష్ణవేణి కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకులు రాంబాబు, నవీన్ గార్లు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి విద్యార్థులు చేసిన ప్రాజెక్టులపై పలు సూచనలు చేశారు. ఈ ప్రదర్శనలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గణిత శాస్త్రం అన్ని శాస్త్రాలకు మూలమని విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తిని వెలికి తీసే అద్భుతమైన శాస్త్రమని కొనియాడారు.

కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణిలో విద్యార్థుల సృజనాత్మక ప్రతిభకు, ఎల్లప్పుడూ పదును పెడుతూనే ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బేబీమూన్ పాఠశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు





ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:

ఖమ్మం నగరంలోని బేబీమూన్ పాఠశా లలో శనివారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహి ంచారు. ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాం డెంట్ కేసా వీరన్న, డైరెక్టర్ కేసా భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. రంగురంగు ల బెలూన్లు, కాగితాలతో ఇతర ప్రత్యేక అలంకారణతో తీర్చిదిద్దారు. ఆటపా టలతో ఉల్లాసంగా కార్యక్రమం కొనసాగింది. క్రిస్మస్ తాత వేష ధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో బాల సైంటిస్టుల ఇన్ స్పైర్ -2024...

**-వెల్లివిరిసిన చిన్నారుల సృజనాత్మకత...,-అణువు నుంచి అంతరిక్షం దాకా ఎగ్జిబిట్స్ ప్రదర్శన..**

**-ముఖ్య అతిథిగా హాజరైన డి ఎం అండ్ హెచ్ ఒ కళావతి బాయి**















ఖమ్మం (సూర్య బ్యూరో):

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శనివారం విద్యార్థులు ఏర్పాటు చేసిన ఇన్ స్పైర్ 2024... చిన్నారుల మేధస్సును చాటి చెప్పింది.

సృజనాత్మకతతో అణువు నుంచి అంతరిక్షం దాకా 200 పైగా ఎగ్జిబిట్స్ ఇన్స్పైర్లో ప్రదర్శించారు. అంతరిక్ష యానం, పర్యావరణ పరిరక్షణ, సోలార్ ఎనర్జీ, ఆహారము, రవాణా రంగం, సౌర కుటుంబం, వాతావరణ మార్పులు, దేవాలయాలు, మానవ శారీరక వ్యవస్థ, అంతర్భాగాలు, వ్యవసాయం, తదితర అంశాలలో విద్యార్థులు పలు రకాల ఎగ్జిబిట్స్ రూపొందించి ప్రదర్శించారు. ఈ ఇన్ స్పైర్ ఎక్స్ పోలో ముఖ్యంగా చిన్నారి లౌక్య కోల్ మైన్స్ ఎగ్జిబిట్ ను, అభయ్ కృష్ణ హైడ్రాలిక్ బ్రిడ్జ్, కీర్తన అయోధ్య రామ మందిరం ఎగ్జిబిట్ ను, మనీష్ శాటిలైట్ కమ్యూనికేషన్ వ్యవస్థను, నిరూప ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ వ్యవస్థను, ఆద్య హెరిటేజ్ ఆఫ్ హైదరాబాద్, ప్రణీత వాయు కాలుష్యం ఎగ్జిబిట్ ను, దియా ట్రాన్స్ పోర్ట్ వ్యవస్థను, ఉత్కర్ష్ సోలార్ వ్యవస్థను, దీపక్ లేయర్స్ అండ్ సాయిల్స్, మోక్షిత్ కృష్ణ స్టేట్ అండ్ క్యాపిటల్స్ ఎగ్జిబిట్ ను, దక్ష్ స్మార్ట్ సిటీస్, హేయన్ష్ స్మార్ట్ విలేజెస్ ఎగ్జిబిట్స్ , ప్రజ్ఞ గ్యాస్ లీకేజీ ప్రాజెక్టు,దిత్య శివన్య క్లైమేట్ చేంజ్ వ్యవస్థ ను ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. పాఠశాల విద్యార్థులు ఏర్పాటుచేసిన ఎగ్జిబిట్స్ అందరినీ అబ్బురపరిచాయి, ఎల్కేజీ, యూకేజీ చిన్నారుల నుండి మొదలుకొని ఐదో తరగతి విద్యార్థుల వరకు ప్రదర్శించిన సైన్స్ నమూనాలను విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయు లు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సందర్శించి విద్యార్థులను ప్రశంస ించారు. తొలుత పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య అధ్య క్షతన జరిగిన ఇన్ స్పైర్ 2024 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి ఎం అండ్ హెచ్ ఒ కళావతి బాయిహాజరై మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న సజనాత్మకతను వెలికితీయడానికి ఈ ఎక్స్ పోలు దోహదపడతాయన్నారు, ఈ ఎక్స్ పోలో విద్యార్థులు అన్ని రకాల వైజ్ఞానిక అంశాలలో నమూనాలను తయారుచేసి వారి మేధస్సును తెలియజేశారని తెలిపారు. చిరుప్రాయం నుంచి విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేల ఇన్ స్పైర్ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజమా న్యాన్ని అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడం హర్షనీయమన్నారు.పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ.. తమ పాఠశాలలో విద్యార్థులను చదువుతోపాటు క్రీడ సాంస్కృతిక, వైజ్ఞానికా ఒలంపియాడ్ ,మహనీయుల పర్వదినాలు, స్కూల్ డే ఇన్ స్పైర్ లతో, విద్యార్థులను నిత్యం ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మోతరపు శ్రావణి సుధాకర్, పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య , పాఠశాల ప్రిన్సిపల్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కూసుమంచిలో సెమీ క్రిస్మస్ వేడుకలు...



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.....**
మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వంచే నిర్వహించబడుతున్న సెమీ క్రిస్మస్ వేడుకలలో తెలం గాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లా వ్యక్తిగత సహాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల దైవజనులు మరియు క్రైస్తవ సోదరులు సోదరీమణులకు క్రిస్మస్ సందర్భంగా... క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం కేక్ కట్ చేయటం జరిగింది. అలాగే తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన విందులో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్ నాయక్ కూసుమంచి నేలకొండపల్లి ఖమ్మం రూరల్ తిరుమలయపాలెం మండలాల తాసిల్దార్ లు ఈ సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

### – కే కే అర్ గౌతమ్ పాఠశాలలో...



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
భారతజాతి గర్వించదగ్గ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని స్థానిక కేకే ఆర్ గౌతమ్ పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు గణితానికి సంబంధించిన సుమారు 450 రకాలైనటువంటి ప్రాజెక్ట్స్ రూపొందించి ప్రదర్శన నిర్వహించారు .దీనిలో గణితంలో ఉన్నట ువంటి అనేక రకాల పద్ధతులు మేలుకువలు మరియు టెక్నిక్స్ రూపొం దించి ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆహ్వానితుల ను అలరించారు . ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఎం ప్రభాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ ఎస్ కిరణ్ కుమార్ లు మాట్లాడుతూ విద్యార్థులు గణిత సబ్జెక్టులో పట్టు సాధిస్తే నే మిగతా అన్ని సబ్జెక్టుల మీద పట్టు సాధించవచ్చని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులు అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ భూక్యా చిన్నయ్య నాయక్



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**
డిసెంబర్ 21 రఘునాథపాలెం మండలం కొర్లబోడుతండా గ్రామపంచాయతీలోని గుగులోతు రవితార దంపతుల ఏకైక కుమార్తె రేవతి వివాహ వేడుకల్లో పాల్గొన్న రఘునాథపాలెం మండల ప్రెసిడెంట్ యూత్ కాంగ్రెస్ భూక్యా చిన్నయ్య నాయక్ నూతన దంప తులను ఆశీర్వదించి నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో ఆయురా రోగ్యాలతో పిల్లాపాపలతో కలకాలం వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భూక్యా బాలు నాయక్, భూక్యా శ్రీను, నాయక్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రెజొనెన్స్ శ్రీనగర్ స్కూల్‌లో "నేషనల్ మ్యాథ్స్ డే" వేడుకలు






**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
స్థానిక శ్రీనగర్‌కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో ప్రపంచమంతటితో జయహో భారత్ అనిపించిన ప్రపంచ గణిత మేధావి, గణిత మార్గదర్శి, భారత ముద్దు బిడ్డ శ్రీనివాస రామానుజన్ జన్మదినం సంధర్భంగా జరుపుకొనే జాతీయ గణిత దినోత్సవ వేడుకలలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా స్కూల్ డైరె క్టర్ కొండా శ్రీధర్‌రావు పాల్గొని మాట్లాడ ుతూ విద్యార్థినీ, విద్యార్థులకు శ్రీనివాస రామానుజన్ గొప్పతనాన్ని, వారి పరిశోధనలను తెలియజేస్తూ, వారి అపారమైన మేధస్సుతో భారతదేశపు కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై ఎగరవేసిన మహా గణిత మేధావి అని, శ్రీనివాస రామానుజన్ అతి పేద కుటుంబంలో జన్మించి గణితంలో ఎన్నో పరిశోధనలు చేసి 32 సంవత్సరాల వయస్సులోనే ప్రపంచ గణిత మేధావిగా ఉన్నతమైన వ్యక్తిగా ఎదిగారని తెలిపారు. రెజొనెన్స్ శ్రీనగర్‌లో గణితం పట్ల అభిరుచిని, ఆసక్తిని పెంపొందిస్తూ నూతన ఆవిష్కరణల వైపు విద్యార్థులను సిద్ధం చేస్తున్నామని తెలియజేస్తూ మ్యాథ్స్ ఇష్టంగా నేర్చుకుని పట్టు సాధించడం వలన ఇతర సబ్జెక్టులను తేలికగా నేర్చుకుంటూ కొత్త ఆవిష్కరణలు చేయుటకు పిల్లల అభివృద్ధికి ఎలా దోహదపడుతుందో చెప్పి వారిని ఉత్సాహ పరచడం జరిగిందన్నారు. విద్యార్థులకు మ్యాథ్స్ ఉపాధ్యాయ బృందానికి మ్యాథ్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. స్కూల్ ఆవరణంలో విద్యార్థులు గణిత ప్రాజెక్టులు, మోడల్స్, చార్ట్స్, ఫజిల్స్ ప్రదర్శనకు పెట్టారు . ఈ కార్యక్రమంలో భాగంగా గణిత క్విజ్, ఫజిల్స్ వంటి పోటీలను నిర్వహించి గెలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను అందించి వారి నైపుణ్యాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా కృష్ణవేణి, ప్రిన్సిపాల్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే

### –21వ డివిజన్లో పరిశీలించిన పాలకుర్తి నాగేశ్వరరావు





**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమం కొనసాగుతుంది. అందులో భాగంగా ఖమ్మం నగరం లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు స్థానిక 21 వ డివిజన్ లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతుంది. అధికారులు వీరబాబు, కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు , కార్యకర్తలు నాగమణి , స్వాతి, కృష్ణ, మాధవి , జరీనా ఇంటింటికి వచ్చి సర్వే పరిశీలిస్తున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం గా పెట్టుకున్నదని పార్టీ డివిజన్ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు అన్నారు. దానికి ప్రజలందరు సహకరించాలని కోరారు.

## హ్యుమానిటీ వాక్‌లో పాల్గొన్న దరిపల్లి(డేర్), వాణి విద్యార్థులు






**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**
ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఆధ్యాత్మిక విశ్వ గురువు సైంటిఫిక్ సెయింట్ శ్రీశ్రీశ్రీ గురు విశ్వ స్ఫూర్తి దివ్య ఆశీస్సులతో నిర్వహించిన హ్యుమానిటీ వాక్ లో దరిపల్లి విద్యాసంస్థలలో భాగమైన దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, డేర్ పాలిటెక్నిక్ కళాశాల, వాణి ఐటిఐ కళాశాల స్టాఫ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొని ఇవ్వాల్టి వాక్ సందర్భంగా యోగా యొక్క ఆవశ్యకత గురించి ఖమ్మం ప్రజలకు జేఎన్టీయూహెచ్ నేషనల్ సర్వీస్ స్కీమ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ హ్యుమానిటీ వాక్ ఆర్టీఏ ఆఫీస్ నుంచి ఖమ్మం నగర కార్పొరేషన్, ఉపేంద్రయ్య నగర్, ఎస్ ఆర్ ఎన్ బి జి ఎన్ ఆర్ కళాశాల వరకు స్వచ్ఛందంగా నడిచి యోగ ఆవశ్యకతను అందరికీ తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ దరిపల్లి అనంతరాములు కాలేజ్ ఆఫ్ ఇంజ నీరింగ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ద్వారా ఇలాంటి అవగాహన కార్యక్రమం నిజంగా శుభ పరిణామం అని, ఇంటి నుంచే ప్రతి ఒక్కరు యోగా సాధన చేసే విధంగా అందరికీ అవకా శం కలగజేసుకొని తద్వారా మంచిని అలవ ర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దరి పల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కానుగల రాధాకృష్ణ, రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్ ప్రభాకర్ రావు, రామారావు, కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ డాక్టర్ శిరీష, ఎన్సిసి కోఆర్డినేటర్ రవి, ఎన్ఎస్ఎస్ యుబిఏ కోఆర్డినేటర్ నవీన్, వివిధ విభాగాల అధిపతులు రవికుమార్, పుల్లయ్య, లక్ష్మణ్, యుగేందర్, త్రివేణి, కళ్యాణ్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగ, ధ్యానం భారతీయ సంస్కృతి

### – యోగ, ధ్యాన శిక్షణ తరగతులు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
డిసెంబర్ 21వ తేదీ అంతర్జాతీయ ధ్యాన దినోత్సవ సందర్భంగా పెనుబల్లి మండల కేంద్రంలో 19,20,21 తేదీలలో 3 రోజులు ఉచిత యోగ ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహించారు. శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నేమ్ సమస్థ సత్తుపల్లి వారు పెనుపల్లి మండలం కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో యోగ, ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహించి శ్రీ రామచంద్ర మిషన్ సభ్యులు అవగాహన కల్పించారు. యోగ, ధ్యానం ప్రాముఖ్యతను వివరించారు. ఆదియోగి పరమేశ్వరం యోగ అకాడమీ గురువు రామకృష్ణ యోగాభ్యాసలు, ప్రాణాయ మాలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగ, ధ్యానం భార తీయ సంస్కృతిలో భాగమని అన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు యోగా నిదర్శనమని అన్నారు. శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ సమస్త సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ఎన్ వి. రమణ, శ్రీనివాస్ రెడ్డి, జ్యోతి, సుస్మిత, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# ఫామ్ హౌస్‌కు పరిమితమైన కెసిఆర్

– ప్రతిపక్ష నాయకుల్లారా అసెంబ్లీలో మీ దూకుడు తగ్గించండి
– మంత్రి పొంగులేటి





**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ డిసెంబర్ 21 :** కొత్త చట్టం వస్తే లక్షలాది ఎకరాలు దోచుకోవటం కుదరదని అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకులు గొడవ చేస్తున్నారని ,,దళితుడు అని చూడకుండా స్పీకర్ పై పుస్తకాలు విసిరేశారని బిఆర్ఎస్ నాయకులపై రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కల్లూరు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇళ్ల మోడల్ హౌస్ నిర్మాణం కు ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి తో కలిసి రెవిన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పొంగులేటి మాట్లాడుతూ, కాలికి దెబ్బ తగిలింది అని కేసీఆర్ మొదటి సారి అసెంబ్లీకి రాకుండా మానేశారు,తరువాత అయిన వచ్చి సూచనలు ఏమైనా ఇస్తేరేమో అని ఎదురు చూశానని కానీ ఆయన ఫాం హౌస్ కే పరిమితం అయి ఆయన తొత్తులను అసెంబ్లీకి పంపిస్తున్నారని ఫైరయ్యారు.అసెంబ్లీలో బిఆర్ఎస్ నాయకులు కళ్ళు తాగిన కోతుల్ల వ్యవహరిస్తున్నారని కొత్త చట్టం తేవటం వాళ్లకు ఇష్టం లేదు అని అన్నారు.ఇప్పటికే రెండు సార్లు ప్రజలు గుణపాఠం చెప్పినా కూడా వాళ్లకు బుద్ధి రాలేదని,కేటీఆర్ ను అరెస్టు చేస్తే రాష్ట్రమంతా అగ్నిగుండం అవుతుందని ఎవరో అన్నట్లు ఇప్పుడే చూశానని, డబ్బు అహంకారం చూసి రాష్ట్రాన్ని అగ్నిగుండం చేయాలని చూస్తే చూస్తూ ఊరుకునేది లేదని,కాంగ్రెస్ నాయకులు గాజులు తొడుక్కోలేదని హెచ్చరించారు.రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు కొత్త చట్టం ద్వారా భద్రత రాబోతుం దన్నారు.అర్హులైన పేదలందరికీ కులమత పార్టీలతో పని లేకుండా ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో, ఎంపీ రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దంపతులు,చైర్మన్ మువ్వ విజయ్ బాబు, అడిషనల్ కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మార్వో , ఏం సి మహిళా చైర్మన్ భాగం నీరజ, ఆర్యవైశ్య సంఘం కమిటీ జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, దోమ ఆనంద్ చైర్మన్ కష్టాల నరేంద్ర, పాప బత్తిని నగేష్ , ఆళ్లకుంట నరసింహారావు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శేషగిరిరావు, భాగం ప్రభాకర్ చౌదరి, యాసా శ్రీకాంత్, తోటకూర రామకృష్ణ లక్కినేని రవీంద్ర , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

– వియ్యం బంజర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్..** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో గూడు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయటం జరుగుతుందని విఎం బంజర్ గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.శనివారం వియ్యం బంజర్ గ్రామం లోని బుడగ జంగం కాలనీ లో అధికారులు నిర్వహిస్తున్న సర్వే ను ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో భాగంగా ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని నిరుపేదల కోసం ప్రభుత్వం 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికల్లో నిరుపేదల పక్కా ఇల్లు ఇస్తామని హామీలో భాగంగా ఇంటి స్థలం ఉన్నవారికి ఇల్లు కట్టిస్తామని ఇచ్చిన మాట మొదట ఇంటి స్థలం ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టి బీసీలకు 5 లక్షల రూపాయలు అదేవిధంగా ఎస్సీ ,ఎస్టీ లబ్ధిదారులకు 6 లక్షల రూపాయలు ఇస్తుందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో రైతుల కోసం ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు. మహిళల అభివృద్ధి కోసం 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వడ్డీ లేని రుణాలు మంజూరు వంటి అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి మహిళలను కోటీశ్వరులుగా చూడాలని ముఖ్యమంత్రి ఏవంత్ రెడ్డి, సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్ విజయకుమార్ గొప్ప ఆశయంతో ముందుకు వెళుతున్నారని తెలిపారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి అపోహలకు పోవద్దు అని అన్నారు. ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపునకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతొట్టి కాంతయ్య, గోగినేని రమేష్, వంగా నిరంజన్ గౌడ్, భూక్య రాజబాబు, తేజావత్ బాజీ నాయక్, చదరసుపల్లి రామారావు, భూక్య కృష్ణకాంత్, పంచాయతీ సెక్రెటరీ, సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

– కే కే ఆర్ గౌతమ్ పాఠశాలలో...



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** భారతజాతి గర్వించదగ్గ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని స్థానిక కేకే ఆర్ గౌతమ్ పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు గణితానికి సంబంధించిన సుమారు 450 రకాలైనటువంటి ప్రాజెక్ట్ రూపొందించి ప్రదర్శన నిర్వహించారు .దీనిలో గణితంలో ఉన్నటువంటి అనేక రకాల పద్ధతులు మేలుకువలు మరియు టెక్నిక్స్ రూపొందించి ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆహ్వానితుల ను అలరించారు . ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఎం ప్రభాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ ఎస్ కిరణ్ కుమార్ లు మాట్లాడుతూ విద్యార్థులు గణిత సబ్జెక్టులో పట్టు సాధిస్తే నే మిగతా అన్ని సబ్జెక్టుల మీద పట్టు సాధించవచ్చని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో విద్యార్థులు అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

– శ్రీనిధి జూనియర్, డిగ్రీ కళాశాలల చైర్మన్ వై. అనిల్ కుమార్ నెహ్రూ





**మధిర, సూర్య మేజర్ న్యూస్:** మహిళలు ఆర్థికంగా ఎదిగేం దుకు స్కిల్ శక్తి ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని శ్రీనిధి డిగ్రీ కలశాల చైర్మన్ వై.అనిల్ కుమార్ నెహ్రూ అన్నారు శనివా రం,శ్రీనిధి డిగ్రీ కాలేజ్ లో జరుగుతున్న మహిళా స్కిల్ శక్తి శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఈనెల 14, 15, 16వ తేదీలలో జరిగిన శిక్షణలో పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న మహిళ లందరికీ సర్టిఫికెట్లను వై.అనిల్ కుమార్ నెహ్రూ అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థికంగా తన కాళ్ళ మీద తాను నిలబడాలని ఆకాంక్షించారు. ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో రూపొందించి మీ ముందుకు వస్తామని ఎటువంటి రుసుము లేకుండా ప్రతి మహిళలకు శిక్షణ ఇచ్చి వారు ఆర్థికంగా ఎదగడానికి మా విద్యా సంస్థల ద్వారా తగిన సహాయం అందిస్తామన్నారు.స్కిల్ శక్తి ద్వారా మేము అందించిన శిక్షణ మీకు భవిష్యత్తులో మంచిగా ఉపయోగపడాలని శిక్షణ తీసుకున్న ప్రతి మహిళా ఈ రంగంలో పైకి ఎదగాలని ఆకాంక్షించారు.పట్టణ ప్రాంతమే కాకుండా గ్రామీణ ప్రాంతా మహిళలు కూడా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి జూనియర్ కలశాల ప్రిన్సిపాల్ రమేష్, బ్యూటిషన్ మరియు ఆర్టిస్ట్ ఉష, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# యోగ, ధ్యానం భారతీయ సంస్కృతి

– యోగ, ధ్యాన శిక్షణ తరగతులు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** డిసెంబర్ 21వ తేదీ అంతర్జాతీయ ధ్యాన దినోత్సవ సందర్భంగా పెనుబల్లి మండల కేంద్రంలో 19,20,21 తేదీలలో 3 రోజులు ఉచిత యోగ ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహించారు. శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నేమ్ సమస్త సత్తుపల్లి వారు పెనుపల్లి మండలం కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో యోగ, ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహించి శ్రీ రామచంద్ర మిషన్ సభ్యులు అవగాహన కల్పించారు. యోగ, ధ్యానం ప్రాముఖ్యతను వివరించారు. ఆదియోగి పరమేశ్వరం యోగ అకాడమీ గురువు రామకృష్ణ యోగాభ్యాసలు, ప్రాణాయామాలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగ, ధ్యానం భారతీయ సంస్కృతిలో భాగమని అన్నారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు యోగా నిదర్శనమని అన్నారు. శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్ ఫుల్ సమస్త సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ఎన్ వి. రమణ, శ్రీనివాస్ రెడ్డి, జ్యోతి, సుస్మిత, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారం పరమౌషధం



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** శనివారం తల్లిదండ్రుల సమావేశాన్ని పురస్కరిం చుకుని తెలంగాణ ఆహారోత్సవంలో భాగంగా సత్తు పల్లి లోని ఎన్టీఆర్ నగర్ ప్రాథమిక పాఠశాలలో తలి దండ్రులచే తయారు చేయబడిన వివిధ పోషక విలు వలతో కూడిన వందకు పైగా ఆహార పదార్థాలను ఆ పాఠశాల తల్లి దండ్రులు ఇంటివద్ద తయారుచేసి వాటిని బడిలో ప్రదర్శించారు .అం తేకాకుండా వారి వంటకాల్లో ఏయే పోషకాలు ఉంటాయో వాటి ప్రయె జనాలేమిటో కూడా వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధా నోపాధ్యాయులు సుధాకరరెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు పిల్లలకి ఏదో ఒక పోషకంతో కూడిన ఆహారాన్ని అందించాలని కోరారు.పిల్లల్ని బయటి జంక్ ఫుడ్ కు దూరంగా ఉంచాలని సూచించారు.పిండి పదార్థాలు, మాంసకృ త్తులు, విటమిన్లు ,మినరల్స్ కలిగిన పౌష్టికాహారా న్ని అందించాలని కోరారు.ఆరోగ్యమే మహా భాగ్యమని గుర్తుచేశారు. అనంతరం తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు తెచ్చిన పౌష్టికాహారాన్ని పిల్లలకు వడ్డించి,తాము రుచి చూసారు. ఈ అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ లక్ష్మీ, ఉపాధ్యాయులు లాల్ అహ్మద్, శేషకుమార్,నర్సింహారావు,వెంకటేష్, జయ,తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ శాఖ సిఆర్టి ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి- టిపిటిఎఫ్

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** గిరిజన సంక్షేమ శాఖ విద్యాసంస్థలలో పని చేస్తున్న కాంట్రాక్టు, రెసిడెన్షియల్ టీచర్ల సి ఆర్ టి ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి బుటారి రాజు, ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కరించాలంటు శనివారం భద్రాచలం ఐటిడి ఏ కార్యాలయం ఎదుట సిఆర్టి లు ధర్నా కార్యక్రమం నిర్వహిం చారు. ఈ నేపథ్యంలో బుటారి రాజు, మునిగడప రామాచారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడది కాలం గడిచిపోయిన తమ సమస్యలను పట్టించుకోవడం లేదని వాపోయారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తమ పై వివక్షత చూపిందని, రేవంత్ రెడ్డి సర్కార్ తమ కాంట్రాక్టు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో కాంట్రాక్టు ఉద్యోగులకు అన్యాయం జరిగిందని, గత ప్రభుత్వ విధానాలను ప్రస్తుత పాలకులు కూడ కొనసాగిస్తున్నారని, గిరిజన సంక్షేమ సిఆర్టి లకు రెండు



సంవత్సరములు గడిచిన పిఆర్సి బకాయిలు చెల్లించకపోవడం, సుమారు గత ఏడు నెలల నుండి నెలవారి జీతములు విడుదల చేయకపోతే తాము ఎలా బ్రతకాలని, తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని వారు ప్రశ్నించారు. అతి తక్కువ నామమాత్రపు వేతనంతో పని చేస్తున్న వీరికి నెలనెలా జీతం చెల్లించకపోవడం ప్రభుత్వ సాచివేత ధోరణికి నిదర్శనమన్నారు. సరిపడా విద్యాసంస్థలు పనిభారం ఉన్నప్పటికీ వీరి సర్వీసును రెగ్యులరైజ్ చేయక పోవడం, సమస్యలు పరిష్కరించకపో వడం, వారు పనిచేస్తున్న పోస్టు కు కనీస వేతనం చెల్లించకపోవడం, రెగ్యులర్ ఉపాధ్యా యులతో సమా నంగా పనిచేస్తున్నప్పటికీ వీరికి అన్ని రకాల ఆర్థిక లాభాలు సౌలభ్యాలు కల్పించకపోవడం ప్రభుత్వ శ్రమదో పిడికి నిదర్శనమని, రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముందే ప్రజా ప్రభుత్వం అని తమకు తామే అభివర్ణించుకుంటున్న పాలకులు సిఆర్టి లతో చర్చలు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# మామిల్లగూడెం శ్రీ చైతన్య స్కూల్లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు







**సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

ఖమ్మం శ్రీ చైతన్య పాఠశాల యందు ఆదివారం సెలవు దృష్ట్యా డిసెంబర్ 21, 2024, శనివారం రోజున ఘనంగా శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లలందరూ చక్కగా మ్యాథ్స్ ప్రాజెక్టను, వర్కింగ్ ప్రాజెక్టులను చక్కగా చేసి వాటి గురించి వివరించారు. శ్రీనివాస్ రామానుజన్ నెంబర్ 1729 విశిష్టతను, గణిత శాస్త్రములో ఆయన కృషిని క్లుప్తంగా ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీలు, రంగవల్లులు, మ్యాథ్స్ క్విజ్ పోటీలు 1729 అనే నెంబర్‌ను ఫార్మేషన్ విద్యార్థులతో నిర్వహించారు.

పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ఇచ్చారు. అందరిని ఉత్సాహ పరిచేల ఈ ప్రోగ్రాంను నిర్వహి ంచుకున్నాం. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్ , కోఆర్డినేటర్ కృష్ణారావు ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతి, డీన్ సైదుబాబు, ఇన్చార్జి రేణుక, ఉపాధ్యాయ బృందం మానస ,రేఖ, శ్రీలత ,హారిక విద్యార్థులు పాల్గొన్నారు .

# గణితానికి ఘన సన్మానం











**సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

ఈరోజు డిసెంబర్ 22 శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శనివారం గణిత శాస్త్ర దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఈరోజు జరిగిన కార్యక్రమాల్లో ప్రైమరీ, ఫౌండేషన్, ఇంపాక్ట్ విభాగాల విద్యార్థిని విద్యార్థులకు వేరువే రుగా క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. అంతేగాక గత నాలుగు రోజు లుగా పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవానికి సంబంధించి వ్యాసరచన, ఉపన్యాసాలు, వైజ్ఞానిక ప్రదర్శన, మొదలైన అంశాల్లో పాల్గొని విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు, అంతేకాక గణిత శాస్త్రంలో అత్యధిక ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, క్విజ్ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాలలోని గణిత శాస్త్ర ఉపాధ్యాయనీ ఉపాధ్యాయుల ందరికీ సన్మాన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్ల పూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ విద్యా ర్థులకు గణిత శాస్త్రం జీవితకాలం అన్ని రంగాలలో అన్ని సందర్భాలలో ఎంతో ఉపయోగకరమైనదని గణితాన్ని నేర్చుకోవడం ద్వారా భౌతిక శాస్త్రము రసాయన శాస్త్రము మరియు ఇతర శాస్త్రాలన్నీ కూడా ఎంతో సులభంగా నేర్చుకోవచ్చని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లా డుతూ గణిత శాస్త్రం సర్వశాస్త్రాలకు తల్లి వంటిదని కొనియా డారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర రావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి..

**–జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్**

**–సాంఘిక సంక్షేమ గురుకులంను సందర్శించిన ఎస్ పి**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**





విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉన్నతంగా చదువుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ సూచించారు. శనివారం ఆయన మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలను సందర్శించి తంగతి గదులు , స్టోర్ రూమ్, భోజనశాల, వంటలు, మెనూ ను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ముందుగా ఆయన తరగతి గదులకు వెళ్లి అక్కడి ఉపాధ్యాయుల బోధన విధానాన్ని పరిశీలించి, విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ హాస్టల్ , గురుకులాల్లో ఉండే విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు గురుకులానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి చేరేలా కార్యాచరణ ఉండాలని, బోధించిన ఉపాధ్యాయులను మనం ఏ స్థాయిలో ఉన్న ఎప్పటికీ మరవకూడదని తెలిపారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. విద్యార్థులు సినిమాల్లో చూపించే మంచిని మాత్రమే తీసుకొని స్ఫూర్తిగా ఉండాలన్నారు. విద్యార్థులు సినిమాల లోని హీరో లాగా ఫీల్ అయితే నిజ జీవితంలో జీరో అవుతారన్నారు. ఆయన వెంట ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, జూలూరుపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్సై చంద్రశేఖర్, గురుకులం ఉపాధ్యాయులు, సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ప్రపంచం గర్వించదగ్గ మేధావి శ్రీనివాస రామానుజన్

**– ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిన్నప్పయ్య**



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)**

ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణితశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ బి సరిత ఆధ్వర్యంలో గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ 137వ జయంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య హాజరై శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ భారతీయ గణిత శాస్త్రంలో ఉన్న నిగూడతను ప్రపంచానికి తెలియజేసిన శ్రీనివాస రామానుజన్ ప్రపంచం గర్వించదగ్గ మేధావి అని నేటి ప్రపంచంలో గణిత శాస్త్రం ప్రతి రంగంలో కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, కావున విద్యార్థులు గణితం పై భయము ,అపోహలను తొలగించుకొని గణితం పై ఆసక్తిని పెంపొందించుకొవాలన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థానాన్ని చేరుకోవడానికి గణిత శాస్త్రం ఎంతో ఉపయోగపడుతుందని గణిత శాస్త్ర ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు బి సరిత,పి ప్రభాకర్ రావు, డాక్టర్ బి శ్రీదే,వి పి కృష్ణవేణి, పి వెంకటేశ్వర్లు,డాక్టర్ రాకేష్ శ్రీరామ, జి శేఖర్, టి రాజు ,ఎస్ ఈశ్వర్, డాక్టర్ యం రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ఘనంగా ఆహారోత్సవం వేడుకలు

## -విద్యార్థులు,ఉపాధ్యాయులు అంతా కలిసి సహపంక్తి భోజనాలు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలో శనివారం నిర్వహించిన ఆహారోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలం లోని వివిధ పాఠశాలలో కార్యక్రమం ను నిర్వహించారు.తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు సంయుక్తంగా సమావేశం ను నిర్వహించారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఇళ్ల వద్ద నుంచి వివిధ వంటకాలు వండి తీసుకొచ్చారు.పాఠశాలలో ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు అంతా కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.వంట తయారీ విధానాలను తల్లులతో వివరాలను చెప్పించారు.మండలం లోని కట్టుకాచారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బీ.రామదాసు,ఇటిక్యాల సురేష్,



ఎన్.కళ్యాణి, భానుమతి,పేరెంట్స్ శ్రీలక్ష్మి, సత్యవతి,మౌనిక తదితరులు పాల్గొన్నారు. మండలం లోని పలు పాఠశాలలో మండల విద్యాశాఖాధి .కారి బి.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ను అవమానించిన అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

## -భారత ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాల్సిందే
## -కేవీపీఎస్ జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మ ను శనివారం మండల కేంద్రంలో దగ్ధం చేశారు.కేవీపీఎస్ జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ...భారత ప్రజలకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని . డిమాండ్ చేశారు.మంత్రి పదవి కి వెంటనే రాజీనామా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు బట్టపోతుల ప్రకాశం,కెవీపీఎస్ నాయకులు మల్లేశ్వరరావు. పెద్దపాక భాస్కర్, పోట్టపింజర స్టాలిన్, పి.బిక్షం,దాస్, మల్లిఖార్జున్,చిలకబత్తిని వీరబాబు,రాంబాబు,రవి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# మాదకద్రవ్యాలతో భవిష్యత్తు నాశనం

## -సమష్టిగా నివారిద్దాం : ఎస్ఐ మధుబాబు

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమ వుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని ఎస్ఐ కడగండ్ల మధుబాబు అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల సేవనం- దుష్ఫలితాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మధుబాబు మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని, టోల్‌ఫ్రీ నెంబర్ 1908 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నళిని శ్రీ, అధ్యాపకులు, ఎఫెక్ట్ సంస్థ ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శివకృష్ణ ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

## - తాసిల్దార్. సిహెచ్ సుధాకర్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



దివ్యాంగుడైనపూజల శివకృష్ణ పి హెచ్ డి తో పాటు మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తద్వారా అందరికీ మార్గదర్శకుడు కావాలని మండల తాసిల్దార్ అన్నారు శనివారం మండల కేంద్రానికి కామేపల్లి శాఖ గ్రంధాలయంలో ఇటీవల జంతు శాస్త్రం లో హెచ్డి పట్టా సాధించిన సందర్భంగా పూజల శివకృష్ణను గ్రంధాల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా వచ్చిన తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ పేదరికంలో ఉంటూ దివ్యాంగుడైనప్పటికీ కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులుస్థానికుల ప్రోత్సాహంతో అన్నిటినీ అధిగమించి తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించటం ఎంతో అభినందనీయమని అలాగే మునుముందు కూడా తను అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు ఈ కార్యక్రమంలో లైబ్రరియన్ లలిత కుమారి కుమారి జర్నలిస్ట్ సామాజికవేత్త చిరుమల రమేష్ గ్రామస్తులు పోలూరి రామచంద్రయ్య దీవెల నరసింహారావు సాంబశివరావు అళ్ల రాము తదితరులు పాల్గొన్నారు

# జిల్లాస్థాయిలో ముఖ్యమంత్రి ట్రోఫీ ఎర్రుపాలెం ఖో.ఖో ఉమెన్ కి ప్రథమ బహుమతి



**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**

జిల్లాస్థాయిలో ముఖ్యమంత్రి ట్రోఫీ లో భాగంగా ఎర్రుపాలెం మండలానికి ఖో.ఖో ఉమెన్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించారు. శనివారం ఖమ్మం జిల్లా స్థాయిలో సీఎం కప్ లో భాగంగా వివిధ మండలాలకు సంబంధించిన మహిళ క్రీడాకారులు పాల్గొన్నారు. ఫైనల్ మ్యాచ్ లో వైరా మండలం పై ఎర్రుపాలెం జట్టు 3-12 పాయింట్లతో విజయం సాధించింది ప్రథమ బహుమతిని గెలుపొందారు. ఈ సందర్భంగా క్రీడాకారులను,ఫిజికల్ డైరెక్టర్స్ ను,పిఈటిలను, ఎంపీడీవో బి. సురేందర్, తాసిల్దార్. మన్నె .ఉషా శారద, ఎంఈఓ.మురళీమోహన్ రావు, కె.పి.ఆర్ అధినేత యర్రమల.పూర్ణచంద్రారెడ్డి,ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ మారాబత్తుల జమలయ్య, గూడూరు సత్యనారాయణ రెడ్డి,నరాల సాంబశివరెడ్డి, మారబత్తుల నాగేశ్వరరావు, త్రిపుర,అజీమ్, తల్లపురెడ్డి గోపిరెడ్డి,ఎండి. ఫాతిమా,ఆశ్రిత,వేణు క్రీడాకారులను ఎర్రుపాలె ప్రజలు అభినందించారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయండి

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీమతి ఆర్ ఎస్ ఏపీ ఆశాలత అన్నారు. శనివారం మండలం లోని రావినూతల పెద్ద బీరవల్లి గ్రామాల్లోని స్థానిక పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సర్వేను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె సిబ్బందికి త్వరితగతిన సర్వే పూర్తి చేయుటకు పలు సూచనలు జారీ చేశారు. అర్హులైన లబ్దిదారుల వివరాలు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఆన్లైన్ లో పొందుపరిచ్చాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ విస్తరణ అధికారి వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, రావినూతల, పెద్దబీరవల్లి పంచాయతీ కార్యదర్శులు వినోద్ కుమార్, టి రాము, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ సర్వే 25 నాటికి పూర్తి చేయాల్సిందే...

## -ఉదయం 7 గంటలకే క్షేత్ర స్థాయిలో సర్వే చేపట్టాలి
## -మేజర్ పంచాయతీలకు అదనపు లాగిన్ ఇచ్చి చేపించండి
## -ఖమ్మం ఆర్డీవో జీ.నరసింహారావు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక సర్వే ఈ నెల 25 లోపు పూర్తి చేయాల్సిందేనని ఖమ్మం ఆర్డీవో జీ.నరసింహారావు ఆదేశించారు. మండలం లోని మోటాపురం,రాజేశ్వరపు రం,అమ్మగూడెం, కోనాయిగూడెం, కోరట్లగూడెం గ్రామాలలో శనివారం సర్వే ను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతీ ఇంటి యాజమాని కి అందుబాటులో ఉండేలా ఉదయం 7 గంటలకే క్షేత్ర స్థాయి కి వెళ్లి సమాచారం సేకరించాలని సూచించారు.

# స్వామి గురునాధం మృతి - మాజీ ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం కార్పోరేషన్ వాస్తవ్యులు ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ తండ్రి గురునాధం మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలియజేశారు. గురునాధం కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు.

# అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా రాజీనామా చేయాలి...

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ను అవమానించిన కేంద్ర మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని కేంద్ర ప్రభుత్వ పోకడలను నిరసిస్తూ సిపిఎం పార్టీ ఆద్వర్యంలో శనివారం ధర్నా చేశారు.ఈ సందర్భంగా ఆపార్టీ జిల్ నాయకులు తాళ్లపల్లి.కృష్ణ మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం మత తత్వాలు రెచ్చగొడుతూ నియతృత్వంగా అంబేత్కర్ రాసిన రాజ్యాంగం లో పొందిపరచిన హక్కు ల ప్రకారం కేంద్ర హెూంమంత్రి గా పదవులు అనుభవిస్తూ అంతటి మహానుభావుడి అవమానించడం బాధాకరమని అన్నారు. అంబేత్కర్ గొప్పతనం గురించి ప్రపంచ దేశాలలో చెప్పుకుంటున్న తరుణంలో అంబేత్కర్ అంబేత్కర్ అంటూ జపం చేయకపోతే గుడిలోకి వెళ్లి పూజిస్తే మోక్షంవతుందని అహంకార మాటలను ఎవ్వరూ సహించారని,నీ పోకడాలను ప్రజలు క్షమించరని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.నిరసన కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొప్పుల.కృష్ణయ్య ,కుటుంబరావు ,బోయినపల్లి.శ్రీనివాసరావు, దొడ్డపునేని.కృష్ణార్జున రావు,అఫ్జల్, దానయ్య,బుర్రి.గోపయ్య,హరిచంద్ పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
ఆదివారం 22 డిసెంబర్ 2024

# ఘనంగా మాజీ సీఎం వైయస్ జగన్ జన్మదిన వేడుకలు

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**
సంక్షేమ పథకాల సృష్టికర్త,ఏపీ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం బోనకల్ మండల కేంద్రంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఖమ్మం బస్టాండ్ సెంటర్ నుండి పంచాయతీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బోనకల్ లోని స్థానిక ఖమ్మం బస్టాండ్ కూడలి ప్రాంతంలో వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షులు షేక్ మౌలాలి జగనన్న అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన జన్మదిన సందర్భంగా జగనన్న యూత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ నిరుపేదల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఏపీ లో ఆయన పాలనలో అన్నివర్గాల ప్రజల ప్రజలు సుఖంగా ఉన్నారని పలువురు కొనియాడారు.



భగవంతుడి దయ,ప్రజల ఆశీస్సులతో ఆయన ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమ ంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి అభిమానులు గుగులోతు గోపీనాథ్, బానోతు తరుణ్, బోడా గోపాలకృష్ణ, గుగులోతు వసంతరావు, గుగు లోతు అఖిల్ గుగులోతు గోపి, బానోతు గోపి, బండి వెంకటేశ్వర్లు ,గంగుల గోపి, చిట్టోజి శ్రీనివాస్, గోంగూర రమేష్తదితరులు పాల్గొన్నారు.

# ఆనందపాల్ గృహంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుక





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
యేసుక్రీస్తు జన్మదిన వేడుకకు ముందు చేసుకునే సెమీ క్రిస్మస్ వేడుక ఆనందపాల్ (ఉపేందర్)గృహములో సంఘ సభ్యులు దైవజనుల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రదర్.ఎం.పాల్,బసవయ్య వాక్య సందేశాన్ని అందిస్తూ...క్రిస్మస్ కు ముందు జరుపుకునే సెమీ క్రిస్మస్ వేడుక ఆనంద పాల్ గృహంలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. క్రీస్తు నీ కొరకే నా కొరకే జన్మించాడని జన్మదినాలు జరుపుకోవడం సంతోషకరమైన శుభ పరిమాణం అని అన్నారు. లోక రక్షకుడు జన్మదినం ముందుగా గృహాల్లో జరుపుకోవడం ఆశీర్వాదం అన్నారు.ప్రపంచమంతా ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న జరుపుకునే పండగే క్రిస్మస్ అన్నారు. ప్రపంచమంతా ఒకేరోజు జరుపుకునే పండగ ఉందంటే అది క్రీస్తు జన్మదినమే అని తెలియజేశారు.క్రీస్తు నీ కొరకు నా కొరకు ఈ లోకానికి వచ్చి మరణించి తిరిగి లేసాడని సత్యాన్ని ప్రతి ఒక్కరు నమ్మాలని కోరారు.క్రీస్తు జన్మదిన వేడుక లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ కొవ్వొత్తులు వెలిగించి ఆరాధించారు.సంఘ సభ్యులు ,దైవజనులు జనుల మధ్య కుటుంబ సభ్యులు కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరి.టి. శాలేంరాజు,దైవజనులు .వి.దేవిడ్ రాజు, క్రిష్ణ,వర ప్రసాద్,మార్క్ గ్రామస్తులు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని సందర్శించిన పిఆర్టియు రఘునాధపాలెం మండల శాఖ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
గత 11 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని పిఆర్టియు రఘునాధపాలెం మండల శాఖ సందర్శించి సమ్మెకు సంపూర్ణ మద్దతు సంఘీభావం తెలిపారు .ఈ కార్యక్రమానికి హాజరైన పిఆర్టియు జిల్లా ఉపాధ్యక్షులు సోమ్లా నాయక్ మండల అధ్యక్షులు గుర్రం కేశ్వర రావు మండల ప్రధాన కార్యదర్శి తుమాటి సైదు బాబు అసోసియేట్ అధ్యక్షులు ఎం తిరుపతి రావు ప్రసంగిస్తూ ఎంతో కాలంలో విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను తక్షణమే విద్యాశాఖలో పూర్తిగా విలీనం చేయాలని, కేజీబీవీ ఉపాధ్యాయులు అందరికీ మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని, ఇప్పుడున్న ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి తాగినంత సమయం కూడా పట్టదని వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినను నేటి నేటి వరకు పరిష్కరించకపోవడం బాధాకరమని కేజీబీవీ మహిళా ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉపాధ్యాయుల వలె అన్ని సౌకర్యాలు కల్పించాలని , సిఆర్పి లకు కనీసం ట్రావెలింగ్ అలవెన్స్ కూడా ఇవ్వకుండా వెట్టి చాకిరీ విధానం వలె ప్రభుత్వం పని చేయించుకుంటుందని ధరల పెరుగుదల విపరీతంగా ఉన్న కారణంగా వీరందరి వేతనాలను తక్షణం సవరించాలని ఐ ఈ ఆర్ పి మెసెంజర్లను ఎంఐఎస్ కోఆర్డినేటర్లను తక్షణం విద్యాశాఖలో విలీనం చేసి విద్యా వ్యవస్థను పునరుద్ధరించాలని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను తమ సంఘం ఆధ్వర్యంలో



పి ఆర్ టి యు ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ పింగళి శ్రీపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్రంలో ఏ సమస్య అయినా పరిష్కరించే ఏకైక సంఘం పిఆర్టియు మాత్రమేనని సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ పిఆర్టియును నమ్ముకొని ఎల్లవేళలా పిఆర్టియుకు సహకారాలు అందించాలని కోరనైనది.ఈ కార్యక్రమంలో పిఆర్టియు రాష్ట్ర జిల్లా బాధ్యులు లింగం సతీష్ వెంకట కిషోర్ నరసింహారావు కుందరావు జబ్బార్ చందన మహతి సురేష్ గోపాల్ అరుణ వెంకటేశ్వర్లు కేజీబీవీ ఉద్యోగులు సిఆర్పిలు ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్లు సమగ్ర శిక్ష ఉద్యోగులందరూ పాల్గొన్నారు.

## మైనార్టీ మహిళల ఉచిత కుట్టు మిషన్ దరఖాస్తుల హార్డ్ కాపీలు కార్యాలయంలో అందజేయవలసిన అవసరం లేదు

**– జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా "ఇందిరమ్మ మహిళా శక్తి పథకం" ద్వార మైనారిటీ మహిళలకు 'ఉచిత కుట్టు మిషన్" దరఖాస్తులు హార్డ్ కాపీలను 21 వ తేదీ నుంచి నుండి జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయమునకు సమర్పించాల్సిన అవసరము లేదని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ శాఖ అధికారి కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటన లో తెలిపారు.ఇట్టి విషయాన్ని దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు గమనించాలని కోరారు.

## ఘనంగా మండల కార్యాలయంలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి డిసెంబర్21) మండల, ప్రజా పరిషత్ కార్యాలయంలో, ఎంపీడీవో ,ఎంపీఓ ఆధ్వర్యంలో,ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు, నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలోఎంపీడీవో ,ఎంపీఓ,మండలంలో పనిచేస్తున్న అందరు ,పంచాయతీ,కార్యదర్శులు, మండల,ప్రజా పరిషత్ సిబ్బంది,మండల కంప్యూటర్ ఆపరేటర్లు, మండల ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు, ఏపీఓ,ఇజిఎస్ కంప్యూటర్ ఆపరేటర్లు ప్రజా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.సింగరేణి మండలం

## స్వామి గురునాధం మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం కార్పోరేషన్ వాస్తవ్యులు ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్ తండ్రి గురునాధం మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలియజేశారు. గురునాధం కుటుంబ సభ్యులకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను అని తెలిపారు.

## కల్లూరు మండలం నారాయణపురంలో పొంగులేటి రాఘవ రెడ్డి 7వ వర్ధంతి కార్యక్రమం





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రాఘవ రెడ్డి ఘాట్ వద్ద నివాళులు అర్పించిన రాఘవ రెడ్డి తనయుడు , తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయన సోదరుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి నివాళులు అర్పించిన వారిలో ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి, సత్తుపల్లి ఎంఎల్ఏ మట్టా రాగమయి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ తదితరులు ఉన్నారు.



# ఆర్ఓఆర్ భూ భారతి చట్టం రెవెన్యూ చరిత్రలో నిలిచిపోతుంది

-సాదాబైనామా సామాన్యులకు వరం

-గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు

-భూ భారతి చట్టాన్ని స్వాగతిస్తూ పూర్వ వీఆర్వోల సంబరాలు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ఆర్ ఓ ఆర్ భూ భారతి చట్టం రెవెన్యూ చరిత్రలో ఒక మైలురాయిగా మిగిలిపోతుందనీ, ఈ చట్టంతోనే రాష్ట్రంలోని 50 లక్షల మంది రైతుల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వీఆర్వోల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ఆర్ ఓ ఆర్ భూ భారతి చట్టాన్ని స్వాగతిస్తూ... ఖమ్మంలో విఆర్వోల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేంద్రరావు ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రభుత్వానికి అనుకూలంగా నినాదాలు చేస్తూ స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా గరికె ఉపేంద్ర రవు మాట్లాడుతూ... గత పది సంవత్సరాలుగా ధరణి అనే మహమ్మారి వలన సుమారుగా 50 లక్షల మంది భూ బాధితులుగా మారి, ప్రభుత్వ పెట్టుబడి సాయం అందక, తీవ్ర నష్టాన్ని అనుభవిస్తున్నారని అన్నారు. మనోవేదనతో ఉన్న రైతులకు నూతన ఆర్ ఓ ఆర్2024(భూభారతి)తో రైతులకు భూ హక్కులు కల్పించుటలో, భూ సమస్యలు పరిష్కరించుటలో, స్థానికం గానే, సన్న, చిన్న కారు, దళిత,గిరిజన, నిరుపేద రైతులకు అందు బాటులో గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలలోనే 80, 90 శాతం పరిష్కారం అయ్యేలా చట్టం రూపొందించడం గొప్ప విషయమ న్నారు. రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం అప్పీల్ చేసుకునే విధానం స్థానికంగానే అప్పీల్ చేసుకునే విధానం సులభతరం చేస్తూ, భూ సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి కలిగిన ప్రభుత్వంగా వారిచ్చిన హామీని ఈ పకడ్బందీ చట్టం ద్వారా నిరూపించుకున్నందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి, కృతజ్ఞతలు తెలిపారు. సమస్త ప్రజలకు గ్రామ రెవెన్యూ వ్యవస్థ ద్వారా... న్యాయమైన, నాణ్యమైన, త్వరితగతిన సేవలు అందించుటకు గ్రామ రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయుటకు ఈ చట్టంద్వారా ప్రజల దయనందిన జీవితంలో ఎంతో ప్రభావితం చూపే విధులను నిర్వహించుటకు గ్రామ రెవెన్యూ ఉద్యోగులను తీసుకురావటం ఒక అద్భుతం అన్నారు.

-నూతన ఆర్వోఆర్ చట్టం ద్వారా పూర్వ వీఆర్వోలకు పూర్వ వైభవం రావాలి...

రాష్ట్రంలో నూతన ఆర్వోఆర్ చట్టంతో భూ పరిపాలనలో కొత్త శకం మొదలు అయ్యిందని.. తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గరికె ఉపేంద్రరావు, లక్ష్మీ నరసింహులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు,నూతన ఆర్వోఆర్ చట్టం-2024 భూభారతి బిల్లు శుక్రవారం అసెంబ్లీలో పాస్ కావడం పట్ల గరికె ఉపేంద్రరావు హర్షం తెలియజేస్తూ.... గ్రామస్థాయిలో భూ రికార్డులు నిర్వహిస్తూ, ప్రభుత్వ భూములు రక్షిస్తూ,అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి కొన్ని దశాబ్దాలుగా సేవలందించి, భూ సమస్యల పరిష్కారంలో, ప్రజా సమస్యల పరిష్కారంలో, ప్రజాభివృద్ధిలో, ఎన్నికల విధుల్లో, శాంతిభద్రతల పరిరక్షణలో, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు, ప్రజలకు చేదోడువాదోడుగా ఉండి ప్రభుత్వ అధికారిగా విశిష్ట సేవలు అందించి ప్రజలలో అంతర్భాగంగా ఉన్న మాకు... మరలా తిరిగి గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థ బలోపేతం అవుతుంటే ఎంతో ఆనందంగా ఉండి, మనస్సు పులకరించిపోతుందన్నారు.త కేసీఆర్ ప్రభుత్వంలో పది సంవత్సరాలుగా మాపై దుష్ప్రచారం చేసి ప్రజలకు మాకు మధ్య అగాధాన్ని సృష్టించి మమ్మలను చెట్టుకొకరిని ,పుట్టకొకరిని చేశారనీ,రెండు దశాబ్దాలకు పైగా ఉన్న మా సర్వీసును కోల్పోయామనీ, మా పే ప్రొటెక్షన్ ,పదోన్నతులు కోల్పోయామన్నారు. దిగువ స్థాయి పోస్టులకు పంపిస్తూ డి గ్రేట్ చేయబడ్డామనీ, ఎంతో మనోవేదనతో, ఆందోళన జీవితాన్ని గడుపుతున్నామన్నారు. నేటి ప్రజా ప్రభుత్వం తిరిగి గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొల్పుతూ ...రాష్ట్ర ప్రభుత్వం రైతులకు, ప్రజలకు మెరుగైన, నాణ్యమైన రెవెన్యూ సేవలను అందించేందుకు నూతన ఆర్వోఆర్ 2024 భూభారతి చట్టాన్ని తెచ్చిందన్నారు. చట్టాన్ని తెచ్చినందుకు సీఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, చట్ట రూప కల్పనలో రెవెన్యూ కార్యదర్శి, సీసీఎల్ఏ నవీన్‌మిట్టల్, భూ చట్టాల నిపుణులు భూమి సునీల్‌కుమార్, రెవిన్యూ ఎక్సుర్ట్ వి.లచ్చిరెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. వీరందరికీ పేరు పేరున అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. కేంద్రీకృతంగా ఉన్న అధికారాలు కొత్త చట్టంతో వికేంద్రీకృతం కానున్నట్లుగా తెలిపారు. దీంతో గ్రామ ,మండల ,డివిజన్, జిల్లా , రాష్ట్ర స్థాయి స్థాయిలలో రెవెన్యూ అధికారులు రైతులకు, ప్రజలకు సేవలను త్వరగా అందించే అవకాశం ఉంటుందన్నారు. రెండు దశాబ్దాలకుపైగా గ్రామస్థాయి రెవిన్యూ విధులు నిర్వహించిన వీఆర్వోలకు రెవెన్యూ చట్టాలపై పరిపూర్ణమైన అవగాహన కలిగి ఉన్నారని, కేసీఆర్ కావాలనే తన ఉద్దేశాలు నెరవేర్చుకోవడం కోసం మాపై దుష్ప్రచారం చేసి మా ఉద్యోగాలు ఆగం చేశారని, పూర్వ విఆర్వోలకు ఎటువంటి షరతులు లేకుండా ఆప్షన్ పద్ధతిలో 5139 మందిని రెవెన్యూ శాఖలోకి తీసుకొని సర్వీస్ ప్రొటెక్షన్,పే ప్రొటెక్షన్, కామన్ సీనియారిటీ ద్వారా పదోన్నతులు కల్పించాలని, ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాల్లో గరికె ఉపేంద్రరావు షేక్ జానీ మియా, వజ్జా మారావు,ధరావత్ భాస్కర్, నెల్లూరి లవన్ కుమార్, శీలం వెంకటేశ్వర్లు, పద్దం వెంగళరావు, దన్నూరి బాలరాజు, వాంకుడోత్ వెంకన్న, ఆంగోత్ ఉపేందర్, చిన్న వీరభద్రం, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌ని అవమానపరిచారని నిరసన

– పెనుబల్లి మాల మహానాడు నాయకులు





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని కేంద్ర మంత్రి అమిత్ షా అవమానపరిచారని మాల మహానాడు ఆధ్వర్యంలో పెనుబల్లి మండలంలో నిరసన చేపట్టారు. పెనుబల్లి మండలం వియ్యం బంజర్ గ్రామంలోని అంబేత్కర్ విగ్రహం వద్ద మాల సోదరులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ కార్యదర్శి మేక తొట్టి కాంతయ్య మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానపరిచే విధంగా వ్యాఖ్యానించిన కేంద్ర మంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని అన్నారు. భారత దేశ ప్రజానీకం, ప్రజా సంఘాలు అమిత్ షా వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ ధర్నాలు రాస్తారోకాలు దిష్టిబొమ్మ దహనాలు కార్యక్రమాలు చేపడుతున్నాయని తెలిపారు. దేశవ్యాప్త నిరసనలో భాగంగా అంబేద్కర్ విగ్రహం వద్ద అమిత్ షా చిత్రపటాన్ని దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు ముల్లగిరి కాంతారావు, కొండ ఏసోబు, కనకారావు, జె. సత్యం, ఎన్. బాబురావు, గోపాల్, ఆనంత్, ఎం. రాకేష్, పెరుమాళ్ళ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా మాటల వెనుక మతోన్మాధ కుట్ర

-రాజ్యాంగాన్ని మార్చేయత్నంలోనే బీజేపీ

- భాగం హేమంత రావు

-సిపిఐ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాటాల వెనుక మతోన్మాధ కుట్ర దాగి వున్నదని రాజ్యాంగ నిర్మాతను అందుకే అవమానించారని సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని మార్చేకుట్రకు బీజేపీ కుట్రలో భాగంగానే ఈ తంతు జరిగిందని ఆయన తెలిపారు. పార్లమెంట్లో అంబేద్కర్ ను నిందిస్తూ అమిత్ షా మాట్లాడిన మాటలను నిరసిస్తూ సి.పి.ఐ ఆధ్వర్యంలో శనివారం అమిత్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. సి.పి.ఐ కార్యాలయం నుండి ప్రదర్శనగా బయలుదేరి స్థానిక బైపాస్ రోడ్ లో దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అమిత్ షా రాజీనామా చేయాలని, బీజేపీ మతోన్మాదం నశించాలని నినదించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ బీజేపీ మొదటి నుంచి భారత రాజ్యాంగాన్ని మార్చు చేయాలని ప్రయత్నిస్తున్నదని అందులో బాగంగానే భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. భారత రాజ్యాంగాన్ని ఏనాడు గౌరవించని ఆర్.ఎస్.ఎస్., బీజేపీ ఇప్పుడు ఏకంగా రాజ్యాంగాన్ని మార్చడం నియంత పాలనవైపు అడుగులేస్తుందన్నారు. జమిలీ ఎన్నికల ప్రతిపాదన, షా మాటలు బీజేపీ ధోరణికి అద్దంపడుతున్నాయన్నారు.

రాజ్యాంగ విలువలకు తిలోదకాలిచ్చి శాశ్వతంగా భారతదేశాన్ని పరిపాలించాలన్న ఆలోచనలో బీజేపీ ఉన్నదని బీజేపీ ఆటలు సాగనివ్వబోమని హేమంతరావు హెచ్చరించారు. హోరీం మంత్రి అమీత్ కు కేంద్ర మంత్రి వర్గంలో కొనసాగే నైతిక హక్కులేదన్నారు. జమిలీ ఎన్నికలు ఈ దేశ సార్వభౌమత్వానికి ప్రజా స్వామ్యానికి అతి పెద్ద ముప్పుగా పరిణమించనున్నాయని ఆయన తెలిపారు. ఇప్పటికే దేశ ప్రజల మధ్య విభజన తీసుకొచ్చి మెజార్టీ, మైనార్టీ మతాల ప్రాతి పదికన రాజకీయ లబ్ది పొందేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందని ఒకసారి రాముడు, మరోసారి మతం ఇలా ఏదో ఒక వాదాన్ని ముందుకు తెచ్చి లబ్ది పొందుతుందన్నారు. అమిత్ ను సమర్ధిస్తున్న ప్రధాని మోడీ కూడా రాజ్యాంగ ద్రోహిగానే పరిగణించవలసి వస్తుందని హేమంతరావు తెలిపారు. సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గసభ్యులు శింగునర్సింహారావు, పోటు కళావతి, మహ్మద్ సలాం, తాటి వెంకటేశ్వరరావు, సి. హెచ్. సీతామహాలక్ష్మి, రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, మిదికంటి వెంకటరెడ్డి, పగడాల మల్లేష్, మేకలశ్రీనివాసరావు, ప్రజా సంఘాల బాధ్యులు తాటి నిర్మల, ఇటికాల రామకృష్ణ, యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, ఎస్.కె. సైదా, యడ్లపల్లి శంకరయ్య, శివ, సురేందర్, మల్లికార్జున్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు.....













-రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

-600 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మిస్తున్నాం

-డిసెంబర్ చివరి వరకు ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల వివరాల సేకరణ పూర్తి

-రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు నిర్మించడమే లక్ష్యం

-భూ భారతి చట్టం ద్వారా పేదల భూ హక్కులు పటిష్టం

-కల్లూరు మండలంలో డిగ్రీ కళాశాల మంజూరుకు కృషి

-నెల రోజులలో కల్లూరు మున్సిపాలిటీ మంజూరు చేస్తాం

-ఇందిరమ్మ ఇళ్లు మోడల్ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం/ కల్లూరు, డిసెంబర్ 21: సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ లతో కలిసి కల్లూరు ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో రూ. 5 లక్షల అంచనా విలువతో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లు మోడల్ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి పేదవాడికి తినేందుకు సరిపడా భోజనం, కట్టు కునేందుకు బట్టలు, ఉండటానికి ఒక చిన్న ఇల్లు ఉండాలని కోరిక ఉంటుందని అన్నారు. పేదలకు సొంత ఇల్లు కల్పించాలని గతంలో వైయస్సార్ హయంలో రికార్డు స్థాయిలో ఇండ్ల నిర్మాణం జరిగిందని, నేడు మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద మొదటి విడతగా ప్రభుత్వం నాలుగున్నర లక్షల ఇండ్లను మంజూరు చేస్తుందని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం నమూనాల కోసం ప్రతి మండల కేంద్రంలో మోడల్ హౌస్ ఒకటి నిర్మిస్తామని, సుమారు 600 ఇందిరమ్మ ఇండ్లు మోడల్ హౌస్ లు నిర్మించడం జరుగుతుందని, నేడు కల్లూరు మండల ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో నమూనా ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని అన్నారు. మోడల్ హౌస్ ను పరిశీలించి తక్కువ ధరతో నాణ్యతతో ఇల్లు ఎలా కట్టాలో పేదలు పరిశీలించి, వారి స్థలాలలో నిర్మించుకోవాలని మంత్రి సూచించారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇంటి నిర్మాణానికి ఎటువంటి నిబంధనలు లేవని, 400 చదరపు అడుగులు తగ్గకుండా స్థలంలో ఒక బాత్ రూమ్, ఒక కిచెన్ ఉండేలా నిర్మాణం చేసుకోవాలని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద సొంత స్థలం ఉన్న వారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం 4 విడతలలో అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికి దశ తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇళ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయలు మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారు. వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజా ప్రభుత్వానికి లేదని, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు నిర్మించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. పేదలకు రాజకీయ పార్టీలు, కుల, మతాల కతీతంగా అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ప్రజా పాలనలో ప్రతి గ్రామం నుంచి సేకరించిన దరఖాస్తులలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 లక్షల మంది ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారని, వీటిలో అర్హులైన దరఖాస్తులను ఎంపిక చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే చేపట్టామని, ఇప్పటి వరకు 21 లక్షల 17 వేల 734 మంది సర్వే పూర్తయిందని అన్నారు. డిసెంబర్ నెలాఖరులోపు సర్వే పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేయడం జరుగుత ుందని అన్నారు. సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ కు ఎక్కువ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి ప్రకటించారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఇండ్ల నిర్మాణాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేశారని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గానికి గతంలో మంజూరై లబ్ధిదారులకు అందించని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని, వీటి నిర్మాణం పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని అన్నారు. పేద ప్రజలకు అభద్రతా భావం తొలగించి, వారిలో విశ్వాసం కల్పించేందుకు తెలంగాణ భూ భారతి చట్టం 2024 ప్రవేశపెట్టామని అన్నారు. గతంలో పెండింగ్ ఉన్న 9 లక్షల సాదా బైనామా దరఖాస్తులకు ఇందిరమ్మ ప్రభుత్వం పరిష్కరిస్తుందని అన్నారు. ప్రజల కోసం తయారు చేస్తున్న భూ భారతి చట్టం సభలో ఆమోదం జరిగే సమయంలో ప్రతిపక్ష పార్టీ నాయకుడు అసెంబ్లీకి హాజరు కాకపోవడం విచారకరమని అన్నారు. కల్లూరు మండలంలో డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల మంజూరుకు కృషి చేస్తానని, అదే విధంగా రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం నిర్మాణానికి చర్యలు తీసుకుం టామని అన్నారు. ప్రజల డిమాండ్ మేరకు నెల రోజులలో కల్లూరు మున్సిపాలిటీ మంజూరు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికలు ముగిసి ఆరు నెలల గడవక ముందే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం గర్వ కారణమని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లకు అదనంగా ఇండ్లు కేటాయించాలని ఎంపీ మంత్రిని కోరారు. కార్యక్రమంలో లిసత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన హామీలలో అతి ముఖ్యమైనది పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించడానికి నమూనా ఇండ్లు నిర్మించడం సంతోషకరమని అన్నారు. ప్రజా పాలన రావాలని ప్రజలు ఆశించి ప్రభుత్వం ఏర్పాటుకు సహకారం అందించారని, వారి రుణం తీర్చుకునే దిశగా పనిచేస్తామని అన్నారు. సత్తుపల్లిలో గిరిజన, గ్రామీణ ప్రజలు అధికంగా ఉంటారని, ఇక్కడ అధికంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, మంత్రి ప్రత్యేక దృష్టి సాధించి అదనపు ఇండ్లు అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కల్లూరు మండలంలో ఉన్న సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే కోరారు. కల్లూరు మండలంలో విద్యార్థులు చాలా బాగా చదువుతున్నారని, ఇక్కడ ఇంటర్ విద్యార్థులకు హాస్టల్ వసతి లేదని, ఇంటర్ పిల్లలకు హాస్టల్ వసతి కల్పించాలని, కల్లూరు మున్సిపాలిటీగా తయారు చేయాలని, డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, హౌజింగ్ ఇఇ భూక్యా శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, కల్లూరు, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు నీరజ ప్రభాకర్, డి. ఆనంద్, సిడిసి ఛైర్మన్ కె. నరేందర్, సత్తుపల్లి మునిసిపల్ చైర్మన్ జయపాల్, మునిసిపల్ కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# రైతులు పశు సంపదతో ఆర్థికస్వాలంభన సాధించాలి

## -పశు వైద్యశాల వైద్యాధికారి సాహిత్య



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

రైతులు పశు సంపదతో ఆర్థిక స్వాలంభన సాధించాలని చెరువుమాధారం పశు వైద్యశాల వైద్యాధికారి సాహిత్య పేర్కొన్నారు. మండలం లోని గువ్వలగూడెం లో శనివారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరం మరియు దూడల ప్రదర్శన విజయవంతమైంది. బలంగా ఉన్న దూడల కు చెందిన రైతులకు బహుమతులు ప్రధానం చేశారు. 45 పశువులకు గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. దూడలకు నట్టల నివారణ మందు ను త్రాగించారు. 20 పశువులకు సాధారణ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గోపాల మిత్ర సేవలు గ్రామీణ ప్రాంతాలలో రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాడి పట్ల రైతులు జాగ్రత్తలు పాటించి మంచి పాల దిగుబడి సాధించాలని సూచించారు. పల్లెలో క్షీర విప్లవం సాదించాలని అన్నారు.

# విజయవంతంగా ముగిసిన సిపిఐ(ఎం) జిల్లా మహాసభలు

**-15 తీర్మానాలు ఆమోదం 525 మంది ప్రతినిధులు హాజరు**

**-23న రైతు రుణమాఫీ పై ఖమ్మం కలెక్టరేట్ ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా**

**-నేడు మండల కేంద్రాల్లో, ఖమ్మంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన**

**- 6 గ్యారంటీలు, జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ఆందోళనలు**

**-విలేకరుల సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో రెండు రోజులు పాటు నిర్వహించిన సిపిఎం జిల్లా మహాసభలు విజయవంతంగా ముగిశాయని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఖమ్మం సుందరయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాసభలకు మొత్తం 525 మంది ప్రతినిధులు లో 58 మంది మహిళా ప్రతినిధులు హాజరయ్యారని, రెండు రోజులు పాటు మూడు సంవత్సరాల నివేదికను ప్రవేశపెట్టామని అన్నారు. 21 రంగాల నుండి 28 మంది చర్చల్లో పాల్గొన్నారని, 21 మండలాలు, 7 పట్టణాలు, 5 డివిజన్ కమిటీ నుంచి 11 మంది చర్చల్లో పాల్గొన్నారని , 15 తీర్మానాలను మహసభ ఆమోదించడం జరిగిందని అన్నారు. రాబోయే కాలంలో ఈ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయాలని, మహాసభ తీర్మానించిందని, 42 మందితో నూతన కమిటీని మహాసభ ఎన్నుకోవడం జరిగిందని ,ఇందులో 11 మంది జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గా ఎన్నుకున్నారని తెలిపారు. ఈ మహాసభల్లో ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఖమ్మం జిల్లా విడిపోయిన తర్వాత వ్యవసాయ రంగానికి ప్రధానంగా కావలసిన సాగునీటి రంగం సమస్యలపై ప్రధానంగా ఉందని, సమస్యల పరిష్కారం కోసం దాదాపు 20 సంవత్సరాల క్రితమే ఖమ్మం జిల్లాకి గోదావరి జలాలు వస్తే తప్ప జిల్లాకు పంటలు పండవని, జిల్లా అభివృద్ధి కాదని ఆనాడే సిపిఎం గుర్తించి తమ్మినేని వీరభద్రం నాయకత్వంలో మహా ప్రస్థాన పాదయాత్ర వంద రోజులు 2660 కిలోమీటర్లు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాదయాత్ర పూర్తి చేశారని అన్నారు. తర్వాత నిధులు విడుదల కోసం జిల్లా పార్టీ ఆధ్వర్యంలో 24 గంటలపాటు పదివేల మంది రైతాంగంతో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చేవరకు ఆందోళన నిర్వహించడంతో ప్రభుత్వం స్పందించి ఆమోదం తెలిపిందని అన్నారు. 2005 డిసెంబర్ 31న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వచ్చి దుమ్ముగూడెం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని తెలిపారు. వాటికి నిధులు కేటాయించలేదని, నిధుల కోసం మళ్లీ సిపిఎం, టిడిపి, న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో ఖమ్మం నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర ప్రారంభించిందని నకిరేకల్ వెళ్లేసరికి బడ్జెట్లో నిధులు కేటాయించారని, దాంతో పాదయాత్ర నిర్మించామని తెలిపారు. ఆ తర్వాత కూడా నిధులు ఖర్చు పెట్టకపోవడం మరోసారి సిపిఎం దానిపై 1500 మంది రైతులతో సుమారు 350 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించామని అన్నారు. దీంతో నిధులు కేటాయించాలని, ఈలోగా ప్రభుత్వం మారి టిఆర్ఎస్ అధికారులకు వచ్చిందని పేర్కొన్నారు. అప్పుడు తుమ్మల నాగేశ్వరావు టిఆర్ఎస్ లో చేరిన తుమ్మల నాగేశ్వరరావు మంత్రి అయ్యారని, 2016లో రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని చెప్పారని ,కానీ పూర్తి చేయలేదని, 2016లో దుమ్ముగూడెం ప్రాజెక్టును సీతారాం ప్రాజెక్టుగా పేరు మార్చి శంకుస్థాపన చేశారని అన్నారు. దానికి అప్పటి నుండి నిధులు కేటాయించడం లేదని బిఆర్ఎస్ పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని, ఈ ఏడాది ఆగస్టు 15 వైరాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్టుని ప్రారంభించారని, కానీ భూసేకరణ పూర్తి కాలేదని, కాలువలు తీయడం పూర్తి కాలేదు కానీ సీఎం శంకుస్థాపన చేశారని అన్నారు. జూలూరుపాడు నుంచి ఏన్కూరు మధ్యలో సాగర్ కెనాలకు లింక్ చేశారని కానీ కాల్వ పూర్తి కాలేదని, జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు కోసం గత 20 సంవత్సరాలుగా సిపిఎం పార్టీ పోరాడిందని అన్నారు. ఆనాడు తెలుగుదేశం పార్టీ దుమ్ముగూడెం సాధ్యం కాదని చెప్పారని, కానీ సిపిఎం పోరాడి దుమ్ముగూడెం ప్రాజెక్టును సాధించిందని అన్నారు. కానీ 20 సంవత్సరాలు పూర్తయిన ఇంకా ప్రాజెక్టులు పూర్తి కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో , టిఆర్ఎస్ ప్రభుత్వంలో పూర్తి చేయలేకపోయారని, ఇప్పుడు 20 సంవత్సరాలు దాటిపోయిందని ఇప్పటికి పూర్తికాలేదని ఆరోపించారు. ఇంకా దాదాపు దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్టుకి 1500 ఎకరాలు భూ సేకరణ చేయాలని, మెయిన్ కాలువతో పరిష్కారం కాదని, డిస్ట్రిబ్యూట్ కాలువలు కోసం ఇంకా 4500 ఎకరాలు కావాలని, కానీ ఇంకా భూసేకరణ చేయలేదని, ఇటీవల మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి 2026 ఆగస్టు 15 కల్లా పాలేరు కి అనుసంధానం చేసి ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పారని , కానీ నిధులు ఎంత కేటాయించారు అంటే రూ.790 కోట్లు అని ,దీని ప్రారంభానికి అసలు రెండు వేల కోట్లు ఖర్చు అయితే, ఇప్పుడు దాన్ని విలువ 20 వేల కోట్లకు పెరిగిందని, అది ఇప్పుడు పూర్తి చేస్తేనేనని ఆలస్యం అయితే ఇంకా పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఈ రకంగా ఖర్చు పెరుగుతూ ఉందని ఈ విధంగా రైతులకు ఉపయోగం లేకుండా పోతుందని, దాదాపు ఖమ్మం ఉమ్మడి జిల్లా, మహబూబాబాద్ కలిపి సుమారు తొమ్మిది లక్షల ఎకరాలకు, దీంట్లో ఇల్లెందును మినహాయించారని, మొదట్లో ఇది ఇల్లెందు కూడా ఉందని రోల్లపాడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చేశారని, బయ్యారం, మహబూబాద్ నుండి పాలేరుకు అనుసంధానం చేశారని, అది చేయడం వల్ల తొమ్మిది లక్షల ఎకరాలు రెండు పంటలు పండి సస్యశ్యామలం అవుతాయని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక ఈ ప్లాన్ అంతా ఎగరగొట్టేసారని ఆరోపించారు. ఇల్లెందును పూర్తిగా మినహాయించారని బయ్యారం, రోళ్లపాడు లేవని దీనిని కారేపల్లి నుంచి టేకులపల్లి నుంచి కామేపల్లి గార్ల నుంచి తీసుకొచ్చారని అన్నారు. మొదట ప్లాన్ లో ఉన్న విధంగా ఇల్లందు, బయ్యారం కలుపుకొని చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ఇతర పార్టీలతో చర్చించి భవిష్యత్తులో నిధులు మంజూరయ్యే పోరాటాలు చేస్తామని అన్నారు. అదేవిధంగా భూసేకరణ త్వరగా పూర్తిచేసేలాగా వారు చెప్పినట్టుగా 2026 లో పూర్తయ్యేలాగా చేయాలంటే ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని ,భవిష్యత్తులో అలాంటి కార్యక్రమాలు చేపడతామని మహాసభ నిర్ణయం చేసిందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలపై తీర్మానం చేసిందని గత ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోసం జీవో ఇచ్చిందని భూమి కేటాయిస్తూ జీవో వచ్చిందని ప్లాట్లు చేసి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని, ఇంకా పూర్తి చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కూడా సంవత్సరకాలం అవుతుందని, ఇంకా ఏమీ పూర్తి కాలేదని ఖమ్మం కేంద్రంలోని కేటాయించిన భూమిని జర్నలిస్టులందరికీ ప్లాట్లు చేసి కేటాయించాలని, అదేవిధంగా ఖమ్మం కాకుండా డివిజన్ మండల కేంద్రాల్లో జర్నలిస్టులకు ఇల్లు నిర్మించే ఇవ్వాలని, ఇస్తామని చెప్తున్నారని జనవరి వరకు చూసి జనవరిలో పట్టించుకోకపోతే సిపిఎం ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. జిల్లాలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, ఖమ్మం జిల్లాలో పరిశ్రమలు లేవని ,గ్రానైట్ పరిశ్రమ సంక్షోభంలో ఉందని, సత్తుపల్లిలో కోల్ మాక్స్ ఉందని, మొత్తం అంతా ఓపెన్ కాస్ట్ పెట్టారని, దాంట్లో కూడా మ్యాన్ పవర్ అవసరం లేకుండా ఉందని ,అది కూడా ప్రైవేటు చేశారని అన్నారు. జిల్లాలో వ్యవసాయంగా ఉత్పత్తులైన టెక్స్టైల్, జిన్నింగ్ మిల్స్, మిర్చి, ఫుడ్ ప్రాసెసింగ్ సంబంధించిన పరిశ్రమలు పెట్టడం ద్వారా రైతులు పండించిన పంటలకు డిమాండ్ పెరుగుతుందని, మరోవైపు ఎంప్లాయిమెంట్ కూడా పెరుగుతుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో 3 లక్షలకు పైగా గ్రాడ్యుయేట్లు ఉన్నారని, 80,800 మంది ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజీల రిజిస్టర్ చేయించుకుని ఉన్నారని, వారికి పరిశ్రమలు లేకపోవడం వల్ల ఉద్యోగాలు లేవని పరిశ్రమలు నెలకొల్పితే ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వాన్ని కోరారు . గత ప్రభుత్వం నిరుద్యోగులకు ఇది నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి పది సంవత్సరాలైనా నిరుద్యోగ భృతి అందజేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అధికారంలోకొస్తే 4016లు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చారని, అది ఎక్కడ అమలు చేయలేదని పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1,80 వేల ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయని ఇప్పటివరకు 40వేల ఉద్యోగాలు మాత్రమే పూర్తి చేశారని ,మిగతా కూడా పూర్తి చేయాలని కోరారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో జిల్లాలో ఇంకా 1,25 వేల మందికి రుణమాఫీ చేయలేదని చెప్పారు. ఖమ్మం జిల్లా ఒక ఎడ్యుకేషన్ హబ్ గా మారుతుందని, చుట్టుపక్కల జిల్లాలకు ఖమ్మం జిల్లాకు అనేక ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు ఉన్నాయని, కార్పొరేట్ పాఠశాలలు కార్పొరేట్ కళాశాలలో వస్తున్నాయని, అడ్డు అదుపు లేకుండా ఫీజులు పెంచేస్తున్నారని, సామాన్య ,మధ్యతరగతి ప్రజలు ఫీజులు కట్టలేని పరిస్థితి ఉన్నారని, ప్రైవేటు ఫీజుల నియంత్రణ చట్టాన్ని తేవాలని సభలో తీర్మానం చేశామని అన్నారు. రాబోయే రోజుల్లో వీటిపై



పోరాటాలు చేస్తామని అన్నారు. ప్రభుత్వం వీటి నియంత్రించకపోతే ప్రభుత్వ విద్యా సంస్థలు నిర్వీర్యం అవుతాయని ,వీటిపై పై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో సౌకర్యాలు మెరుగుపరచాలని, ప్రైవేటు విద్యాసంస్థలు ఫీజులు నియంత్రించాలని, సంక్షేమ హాస్టల్స్ మరుగుదొడ్లు, సరైన వసతులు లేవని, సొంత భవనాలు లేవని వాటికి ప్రభుత్వం నిధులు కేటాయించి వాటి అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ పూర్తిగా పక్కన పెట్టేసారని అన్నారు. దాని అమలు చేయాలని ఈ నిధులను ఎస్సీ ఎస్టీ కాలనీలకు అభివృద్ధికి కమిటీ హాల్ లకు ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా విడిపోయిన తరువాత జిల్లాలో ఐటిడిఏ లేకపోవడం వల్ల నాలుగు లక్షల మంది గిరిజన తెగలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, జిల్లాలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించాయని, దాని వలన 11 లక్షల ఎకరాలకు పోడు పట్టాలిస్తామని చెప్పిన కేసీఆర్ నాలుగు లక్షల మందికి ఇచ్చారని మిగతా రైతులకు కూడా పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం యూపీఏ వన్ ప్రభుత్వంలో పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టం రోజురోజుకు బడ్జెట్లో నిధుల కేటాయింపులు లేవని, ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు 600 రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగంలో కార్మికులకు ధరలకు అనుకూలంగా రెండు సంవత్సరాలకు ఓసారి కనీస వేతన సవరణ ప్రకారం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారాన్నిచ్చిందని, ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన సంబరాలు జరుపుకుందని, 6 గ్యారంటీలో రేషన్ కార్డు ఇంతవరకు అమలు చేయలేదని, 15 సంవత్సరాలుగా రేషన్ కార్డు లేకుండా లక్షల మందికి ప్రభుత్వ పథకాలు అమలు కాలేదని ఆరోపించారు. రేషన్ కార్డు లేకుంటే ఏ ప్రభుత్వ సబ్సిడీ గాని సంక్షేమ పథకాలు గాని అందుకోలేరని అన్నారు. రేషన్ కార్డు గురించి అందరు వాయిదా వేసుకుంటూ వస్తున్నారని, 6 గ్యారంటీలో రేషన్ కార్డు లేకపోవడం వల్ల చాలామంది పథకాలు అందుకోలేకపోతున్నారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఒకటి అమలు చేశారని, అందులో కూడా బస్సులు తగ్గించారని, దీంతో ప్రజలతో ఇబ్బంది పడుతున్నారని బస్సులు పెంచాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ రైతు భరోసా, కౌలు రైతులకు 15 వేలు రూపాయలు, మహిళలకు 2500 ఇస్తామని హామీ ఇచ్చారని అది కూడా ఇవ్వలేదని, ఇందిరమ్మ ఇల్లు పై సర్వే చేస్తామని చెప్తున్నారని ఆలస్యం చేస్తున్నారని తక్షణనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని గ్యారంటీని అమలు చేస్తామని చెప్పారని,మొదట 100 రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పారని సంవత్సరం అవుతున్న పూర్తి చేయలేదని, ఇంకా గత ప్రభుత్వ వైఫల్యాలని మాట్లాడుతున్నారని , అధికారం వచ్చిన తర్వాత అమలు చేయకుండా గత ప్రభుత్వ వైఫల్యం పై మాట్లాడటం కాలం గడపడం వలన ఉపయోగం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వాటి అమలుకి పోనుకోవాలని, లేనియెడల జనవరి చివరి వరకు వేచి చూసి జనవరి తర్వాత ఆరు గ్యారెంటీ లపై అమలు కోసం పెద్ద ఎత్తున ప్రజల సమీకరించి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా రుణమాఫీ క సంబంధించి ఈనెల 23వ తేదీన ఖమ్మం కలెక్టరేట్ ఎదుట రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహిస్తున్నామని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పార్లమెంట్ సభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేయడం బాధాకరమైన అన్నారు. ఈ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని, బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లాలోని అని మండల కేంద్రాల్లో, ఖమ్మం జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అమిత్ షాను బర్తరఫ్ చేయాలని, భారత రాజ్యాంగాన్ని కాపాడాలని, కోరుతూ అన్ని పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, కళ్యాణ వెంకటేశ్వరరావు, వై విక్రమ్, మాదినేని రమేష్ పాల్గొన్నారు.

# అర్ధరాత్రి సమయంలో వృద్ధురాలి పై దాడి

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



ఇంట్లో ఒంటరిగా నిద్రిస్తున్న వృద్ధురాలిపై దాడి చేసి మెడలోని బంగారు గొలుసును గుర్తు తెలియని దుండగులు చోరీ చేసిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన వృద్ధురాలు ఆరేంపుల వెంకమ్మ,భర్త గురువయ్య (లేటు )75 ఒంటరిగా జీవనం సాగిస్తుంది తన కుమారులు ఇరువురు జీవన ఉపాధి నిమిత్తం ఇతర ప్రాంతంలో ఉంటున్నారు శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో నిద్రిస్తున్న వృద్ధురాలిపై రాయితో దాడి చేసి బంగారు గొలుసు మరియు 10 వేల రూపాయల నగదు ఎత్తుకెళ్లారు వృద్ధురాలు రక్తపు మడుగులో స్పృహ తప్పి పడిపోయింది చుట్టుపక్కల వారు తెల్లవారు జామున గమనించి 108 సహాయంతో ఆసుపత్రికి తరలించారు బాధితురాలు చెప్పిన వివరాల ప్రకారం మధ్యరాత్రి ఎవరు లేని టైం చూసి నాపై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడినారని. నా మెడలో ఉన్న బంగారపు గొలుసుని దొంగలించారని నా పక్కలో ఉన్న పదివేల రూపాయలు డబ్బులు తీసుకొని బండరాయితో విచక్షణ రహితంగా కొట్టారని ప్రాణాపాస్థితిలో నేను స్పృహకోల్పోయను ఆ వ్యక్తులు ఎవరో తనకు తెలియదని చెప్పడం జరిగింది బాధితురాలి ఫిర్యాదు మేరకు ఈఎస్ఐ కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# డ్రగ్స్ నియంత్రణకై ఎఎస్ఆర్ కళాశాల కృషి

## యాంటీ డ్రగ్స్ కమిటీ సభ్యులతో ప్రిన్సిపల్ గోవిందరావు తనిఖీలు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలపై స్థానిక ఏఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల స్పందించి వాటి నివారణకు తన వంతుగా కృషి చేస్తుంది. అందులో భాగంగా శనివారం యాంటీ డ్రగ్స్ కమిటీ సభ్యులు కే భరత్ కుమార్ పి శ్రీనివాసరావు కిరణ్ లతో కలసి కళాశాల ప్రిన్సిపల్ ఆర్ గోవిందరావు కళాశాల పరిసర ప్రాంతాలలోని పాన్ షాపులు బడ్డీ దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఆయా షాపులు యజమానులతో వారు మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వలన సమాజం అస్తవ్యస్తమవుతుందని, దీని పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ఎవరైనా వీటిని విక్రయించినట్లయితే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోవిందరావు మాట్లాడుతూ సమాజంలో ఒక మాఫియా ఈ డ్రగ్స్ ను విద్యార్థులకు అలవాటు చేస్తున్నారని అంతేకాకుండా యువతరాన్ని దీని బారిన పడే విధంగా వారు పావులు కదుపుతున్నారు అన్నారు. ఆ మాఫియా బారిన



పడకుండా డ్రగ్స్ కు దూరంగా ఉండాలని విద్యార్థులకు యువతరానికి సూచించారు. బడ్డీ కుట్లు పాన్ షాప్ లో యజమానులు అప్రమత్తంగా ఉండాలని డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఆయన అన్నారు. ఎవరైనా విక్రయించినట్లయితే కఠినమైన చర్యలు ఉంటాయని కూడా హెచ్చరించారు. ఇలాంటి విషయాలు తెలిసిన వారు ఎవరైనాప్పటికీ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మంచి సమాజం నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములై డ్రగ్స్ ను నియంత్రించాలని కోరారు.

# ప్రముఖ న్యాయవాది స్వామి రమేష్‌కు కాంగ్రెస్ నేత కొప్పుల చంద్రశేఖర్ పరామర్శ





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

నగరంలోని ప్రముఖ న్యా యవాది స్వామి రమేష్ కుమార్ తండ్రి స్వామి గురునాథం మృతి చెంద గా.. శనివారం ద్వారకా నగర్‌లోని వారి నివా సానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ వెళ్లి స్వామి రమేష్ ను పరామర్శించారు. స్వామి గురునాథం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులందరికీ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు కమర్తపు మురళి జన్మదిన వేడుకలు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం మున్సిపాలిటీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకుడు కమర్తపు మురళి పుట్టినరోజు సందర్భంగా ఆల్ డ్రైవర్స్ & జవాన్స మరియు డిఆర్ఎఫ్ సిబ్బంది శానిటేషన్ వర్కర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .

అనంతరం కేక్ కట్ చేసి బర్త్డే శుభాకాంక్షలు తెలిపారు . ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిం చారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఎన్ టియుసి నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు , ప్రధాన కార్యదర్శి కె సంగయ్య , ఉపాధ్యక్షులు ఎండి ఫజల్ తదితరులు పాల్గొన్నారు .

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నామినేటెడ్ పదవిని కేటాయించాలని కోరిన వక్కలగడ్డ

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



శనివారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డిని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వక్కలగడ్డ సోమా చంద్ర శేఖర్ అసెంబ్లీ లో ముఖ్యమంత్రి ఛాంబర్ లో కలిసి రాష్ట్ర నామినేటెడ్ పదవులలో తనకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు . దీనిపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి పరిశీలించి ఖమ్మం జిల్లాలో మాదిగ సామజిక వర్గానికి తప్పకుండ న్యాయం చేస్తామని. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జునకార్గీ దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు .

# కల్లూరును మున్సిపాలిటీగా చేసి అభివృద్ధి చేయండి సారూ

### - మంత్రి పొంగులేటి కి వింత పత్రం అందిస్తున్న పట్టణ యువ కాంగ్రెస్ పార్టీ నాయకులు యాసా శ్రీకాంత్

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ డిసెంబర్ 21 :**

పట్టణంలో ఎంపీడీవో కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి పట్టణ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు యాసా శ్రీ కాంత్ కల్లూరు మున్సిపాలిటీ చేయండి సారు అంటూ మంత్రి కి యాసా వినతి పత్రాన్ని ఆదివారం ఎంపీడీవో కార్యాలయంలో అందజేశారు. అందులో భాగంగా యాసా మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు, కల్లూరు ను మున్సిపాలిటీ చేస్తామని అలానే కాకుండా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కూడా ఏర్పాటు చేస్తామని ఎన్నో మాయ హామీలు చేసి ప్రజలను మభ్యపెట్టి చివరికి ఏ కార్యాలయం లేకుండా చేశారని యాసా తెలిపారు. అట్టి విషయం పై మంత్రి పొంగులేటి స్పందిస్తూ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కల్లూరు ను మీ కోరిక మేరకు తప్పకుండా మున్సిపాలిటీ , నే కాకుండా ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కూడా ఏర్పాటు చేస్తామని ఆర్డిఓ కార్యాలయంకు సంబంధించిన అన్ని కార్యాలయాలు కూడా ఇక్కడ ఏర్పాటు చేస్తామని ఆయన భరోసా కల్పించారు. అందుకు మంత్రి పొంగులేటికి , సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ లకు శ్రీకాంత్ శుభాకాంక్షలు తెలిపారు.

# పరిశ సీతారత్నం ట్రస్టు సేవలు అభినందనీయం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



విద్యారంగ అభివృద్ధికి పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు అందిస్తున్న సేవలు అభినంద నీయమని మండల విద్యా శాఖాధికారి ఎన్. దామోదర్ ప్రసాద్ తెలిపారు. శనివారం తల్లాడ మండల పరిధిలోని అన్నారుగూడెం ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పాఠశాలకు 15 కుర్చీలను హెచ్ఎంకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు, ఆరోగ్య కేంద్రాలకు చేయూతనందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధితో పాటు చదువులో ప్రతిభ చూపుతున్న విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటు నందిస్తున్నారని ఇది ఎంతో హర్షణీయమన్నారు. చేయూతనందుకున్న వారు ఉన్నత శిఖరాలను అధిరోహించిన తర్వాత తమ వంతుగా ఇతరులకు సహాయపడాలన్నారు. ఈ సందర్భంగా ట్రస్టు బాధ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధి మహంకాళి సరోజిని, ఉపాధ్యాయులు సిహెచ్ గిరిజారాణి, బి. శారదాదేవి, పి. సనత్ కుమార్, -ఎస్. రామారావు, ఎస్కె లాల్ సయ్యద్, డి. రత్నకుమారి, విద్యాధర్, ఇమ్మానియేల్ రాజు, గోపాలరావు, రామకృష్ణ స్వామి, మురళికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పర్యటన

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. తొలుత జిల్లాలో వివిధ ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆ తర్వాత.. సాయంత్రం 4గంటల నుంచి నగరంలోని గట్టయ్య సెంటర్లో గల క్యాంపు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులను, ప్రజలను కలుసుకుంటారు. ఈ మేరకు శనివారం రాత్రి ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి ఓ ప్రకటన వెలువడింది.

## కోయగూడెం ఉపరితల గనిలో పర్యటించిన. డైరెక్టర్(పిపి).



టేకులపల్లి సూర్య(మేజర్‌న్యూస్)– కోయగూడెంఉపరితల గనిలో సింగరేణిసంస్థ డైరెక్టర్ జి.వెంకటేశ్వర్ రెడ్డి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఓసి పని స్థలాలను సందర్శించి, అక్కడ జరుగుచున్న పనులను పరిశీలించి, రోజు వారి బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను ఇల్లందు సింగరేణి ఏరియా జి.యం వీసం కృష్ణయ్య ను అడిగి తెలుసుకున్నారు. డైరెక్టర్(పిపి) జి.వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తి, రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించాలని, బొగ్గు ఉత్పత్తి, రవాణాకు ఎటువంటి ఆటంకములు, కలుగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా రక్షణతో కూడిన ఉత్పత్తి తీయాలని, యంత్రాల పనిగంటలని పెంచాలని, సంస్థ నిర్దేశించిన వార్షిక లక్ష్యాలను అధిగమి0చాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం బొల్లం వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు ఆఫీసర్ గోవిందరావు, మేనేజర్ సౌరబ్, సుమన్, సర్వే ఆఫీసర్ గంగాధర్ రావు,సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, అధికారులు, ఉద్యోగులు, పాల్గొన్నారు.

## పారా లీగల్ వాలంటర్లు ప్రజలకు వారధిగా పనిచేయాలి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్**




కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)– పారా లీగల్ వాలంటీర్లు ప్రజలకు న్యాయ సేవాధికార సంస్థలకు వారధిగా నడుచుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ తెలిపారు.పారా లీగల్ వలంటీర్లకు ఒక రోజు పాటు ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరంలో జడ్జి పాల్గొని మాట్లాడారు.ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను, చట్టాలను ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. న్యాయ సేవాధికార సంస్థల విధులను, లక్ష్యాలను ప్రజలకు తెలియజెప్పి, ఏ పౌరుడు న్యాయాన్ని కోల్పోకుండా పారా లీగల్ వాలంటీర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. శిక్షణ ట్రైనర్లుగా నియమించిన న్యాయవాదులు వివిధ చట్టాల గురించి పారాలీగల్ వాలంటీర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి. రామారావు, శిక్షణ కార్యక్రమంలో ట్రైనర్లుగా డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, మారపాక రమేష్ కుమార్, పాండురంగ విటల్, సాదిక్ పాషా, నరేంద్రబాబు, జికే అన్నపూర్ణ, మహాలక్ష్మి, ఎన్ ప్రతిభా, నాగస్రవంతి, మెండు రాజమల్లు పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ పాఠశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**ఆకట్టుకున్న విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు**

**ప్రతి ఒక్కరు శాంతి మార్గంలో నడవాలి ప్రిన్సిపాల్ లత**






చండ్రుగొండ, సూర్య (మేజర్‌న్యూస్) – చండ్రుగొండ మండలం అయ్యన్నపాలెంలో ఉన్న సెయింట్ జోసెఫ్ హైస్కూల్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు జరిగాయి. శనివారం పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ లతా, వైస్ ప్రిన్సిపాల్ లూర్దు, పాల్గొని విద్యార్థులు తల్లిదండ్రుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి సెమీ క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు యేసు చూపించిన శాంతి మార్గంలో నడవాలని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా ఆపదలో ఉంటే వారికి సహాయం చేయడంలో ముందుండాలన్నారు. ఇరుగుపొరుగుతో స్నేహశీలిగా ఉండాలని సూచించారు. అనంతరం పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**పేదల పక్షాన పోరాడే ఏకైక పార్టీ సిపిఐ:**

**సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**



జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)– మండల కేంద్రంలో సిపిఐ పార్టీ శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ పార్టీ మండల కౌన్సిల్ కార్యవర్గ సమావేశాన్ని యల్లంకి మధు నివాసంలో సిపిఐ నాయకులు సిరప్రు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరైన సాబీర్ పాషా మాట్లాడుతూ సిపిఐ పార్టీ నిర్మితమై వందేళ్లు పూర్తి చేసుకుందని,పార్టీ ఏర్పాటైన నాటి నుంచి పేద ప్రజల పక్షాన పోరాడుతునే ఉందని తెలిపారు. పేదల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ఏకైక పార్టీ సిపిఐ ఎర్రజెండా అని అన్నారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామ గ్రామాన సత జయించి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని మండల నాయకులకు సూచించారు. కేంద్రం లో అధికారంలో ఉన్న బిజెపి దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు ధారా దత్తం చేస్తుందని, కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రవేట్ పరం చేస్తు అంబానీ,ఆదాని లకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ చంద్ర నరేంద్ర కుమార్, సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కె నాగుల్ మీరా, సిపిఐ నాయకులు గుడిమెట్ల సీతయ్య, ఎస్కె చాంద్ పాషా, కంచర్ల రాజు, కంపసాటి నాగేశ్వరరావు, బదుగు వీరస్వామి, వెంకటప్పయ్య, గార్లపాటి శివకృష్ణ, నిమ్మటూరి లచ్చయ్య, పవన్, దేవినేని రాము, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ స్పోర్ట్స్‌కు ఆతిథ్యం ఇచ్చే అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

**మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు**

**ఘనంగా ముగిసిన రాష్ట్ర స్థాయి క్రీడలు**

**విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని నింపిన స్టేట్ మీట్**



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల కళాశాల(సిఓఈ)లో గత మూడు రోజులుగా నిర్వహించిన స్టేట్ స్పోర్ట్స్ మీట్ విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని నింపింది. ఈనెల 19న ప్రారంభమైన ఈ క్రీడలు 21వ తేదీ శనివారంతో ముగిశాయి. చివరి రోజు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ పివియన్ పాపారావు అధ్యక్షతన ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాల్లో క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యత చూస్తుంటే తన బాల్యం గుర్తుకొస్తుందన్నారు. క్రీడలు మానసికోల్లాసాన్ని,శారీరకదృఢత్వాన్ని ఇస్తాయన్నారు. రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనడమే ఒకరకంగా గెలుపొందడమని విద్యార్థులు గుర్తుంచుకోవాలన్నారు. అయినా గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా పోటీల్లో క్రీడా స్ఫూర్తితో పాల్గొని విజయం కోసం తపించడం అభినందనీయమన్నారు.

**చదువు- క్రీడలు జోడెడ్ల లాంటివి- సంక్షేమ గురుకులాల ఓ ఎస్డీ వివేకానంద.**

రైలు పట్టాలలా జోడేడెలవంటివి క్రీడలు,చదువు లు అని సంక్షేమ గురుకులాల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ ఓ ఎస్డీ వివేకానంద అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు కూడా అత్యంత అవసరమైనవిగా భావించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు ఉద్బోధించారు. కార్యక్రమంలో ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం గత నాలుగు రోజులుగా నిర్వహించిన పలు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం అండర్ 14 అండర్ 17 అండర్ 19 మూడు విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఒలంపిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వై వెంకటేశ్వర్లు, ఓఎస్డి కె.వివేకానంద,మల్టీజోనల్ ఆఫీసర్ కాంపాటి అలివేలు, జోనల్ ఆఫీసర్స్ కొప్పుల స్వరూపరాణి, విద్యారాణి,స్థానిక ప్రిన్సిపాల్ పివియన్ పాపారావు,ఖమ్మం డిసిఓ రాజ్యలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్ అన్వేష్, యన్.నాగేశ్వరరావు, సీనియర్ ప్రిన్సిపల్స్ డా.కందాల లిల్లీ,ఎం.పద్మావతి,గంటేల సునీత, యస్సిరాజు, మాదాసు స్వరూపరాణి,సూపరింటిండెంట్ సంజీవ్ రెడ్డి, డా. కన్నెకంటి వెంకటేశ్వర్లు, మైథిలి, తుమ్మల విజయదుర్గ, బినాల సైదులు,ఫిజికల్ డైరెక్టర్స్ వెంకట్రెడ్డి, బాలసుందరం ఇనోక్, భాస్కర్ గౌడ్,ఆదిబాబు, నిరంజన్,యల్.రమేష్, వంగా రవి, అల్లూరి వామన్, కె.శ్రీధర్,శీలం క్రిష్ణారెడ్డి, వంకాయలపాటి వెంకటేశ్వర్లు, పూసపాటి సరోజ, సిహెచ్.కవిత, ప్రీతి,కుసుమ, హరి నవీన్, బి.లక్ష్మ,జమ్ముల చంద్రశేఖర్, లక్ష్మ, రామకృష్ణ, రంగారావు, ప్రసాదరావు, రాజేశ్వరరావు, యస్కె.పాషా, తదితరులు పాల్గొన్నారు. పండగ వాతావరణంలో గత మూడు రోజులుగా పాల్వంచ బాలుర గురుకులంలో రసవత్తరంగా కొనసాగిన స్టేట్ స్పోర్ట్స్ మీట్ 2024 ఘనంగా ముగిసింది. ఓవరాల్ ఇన్చార్జ్ సట్ల శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి. శ్రీనివాస్, టెక్నికల్ మేనేజర్ కె.వాసు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రీడల్లో విద్యార్థులు అంతర్జాతీయ రికార్డులు సైతం చేరుకోవడం గమనార్హం.

## సిపిఎం నూతన జిల్లా కార్యదర్శి మచ్చకు అభినందనలు

**సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్**

కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం మూడవ జిల్లా మహాసభలో నూతన జిల్లా కార్యదర్శిగా మచ్చా వెంకటేశ్వర్లు ఎంపిక కావడం హర్షనీయమని ఆయనకు ప్రత్యేక అభినందనలు గాని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ తెలిపారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల సాధన కోసం పార్టీ ఆధ్వర్యంలో ఉధృత పోరాటాల నిర్వహించేందుకు నూతన కార్యవర్గం నూతన కమిటీ పూనుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశంలో రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు అమలు జరుగుతున్నాయని పాలకులు ఎన్నికలప్పుడు ఇచ్చే హామీలను తుంగలో తొక్కుతూ ప్రజలను ఓటు బ్యాంకు రాజకీయంగా వాడుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాద్రి జిల్లా అంటే ఉద్యమాల చరిత గల గడ్డ అని వాటిని పునర్నిర్మితం చేసి పేద ప్రజల పక్షాన సిపిఎం గొంతుక కావాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహిళలకు క్రీడా పోటీలు



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి దినోత్సవము సందర్భంగా మహిళలకు క్రీడా పోటీలు సింగరేణి మహిళా ఉద్యోగులకు సింగరేణి కాలనీ టేకులపల్లి లో నిర్వహించినట్లు తెలిపారు. ఈ క్రీడలలో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడలలో పాల్గొన్న విజేతలకు డిసెంబర్ 23న జరిగే సింగరేణి దినోత్సవ వేడుకలలో జిఎం చేతుల మీదగా బహుమతులు అందజేయునట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షురాలు వీసం రమ, లేడీస్ క్లబ్ సెక్రటరీ శ్రీవాణి, కె ఓ సి సీనియర్ పర్సన్ ఆఫీసర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**డీఈవో వెంకటేశ్వర చారి**

**బొమ్మనపల్లి పాఠశాలను సందర్శించిన రాష్ట్ర ఎఫ్ఎల్ఎన్ బృందం..**



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – పిల్లల చదువుల తీరు తెన్నులపై తల్లితండ్రులు నిత్యం ప్రత్యేక శ్రద్ధ చూపినప్పుడే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి అన్నారు. శనివారం టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పీటీఎం సమావేశం సందర్భంగా రాష్ట్ర ఎఫ్ ఎల్ ఎన్ బృందం తో కలిసి డీఈవో పిటిఎం సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి డిఈ ఓ మాట్లాడుతూ కేవలం పిల్లలను స్కూలుకు పంపించగానే సరిపోదని, స్కూల్లో చెప్పిన విషయాలతో పాటు పిల్లల దైనందిన కార్యక్రమాలను తల్లిదండ్రులు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఆటపాటలతోపాటు పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతోందని, గతం కంటే ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి సౌకర్యాలు కల్పిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకొని పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి తల్లిదండ్రులు కూడా తమవంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని కోరారు. ఈ మేరకు డీఈవో, విద్యాశాఖ జిల్లా బృందం విద్యార్థులు ప్రదర్శించిన నాటికను, గణిత శాస్త్ర సామర్థ్యాల విద్యార్థుల లైవ్ ప్రదర్శనను అధికారులు పరిశీలించారు. లిఫుడ్ ఫెస్టివల్‌లి ను బోధనోపకరణాల (టీఎల్ఎం)మేళా ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ప్రవేశపెట్టిన ఎఫ్ఎల్ఎన్ 100 రోజుల కార్యక్రమం ప్రగతిని కూడా ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. స్కూల్ హెచ్ ఎం, ఎం.జ్యోతిరాణి అధ్యక్షతన జరిగినఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పొగాకు లక్ష్మి, ఎఫ్ఎల్ఎన్ ( ఫౌండేషన్ లిటరసి అండ్ న్యూమరసి) రాష్ట్ర ప్రాజెక్టు లీడ్ బి. విశాల్, రాష్ట్ర ప్రాజెక్టు మేనేజర్లు గాయత్రి, నిహిత్, విద్యాశాఖ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగ రాజశేఖర్, జిల్లా సమ్మిళిత విద్యాధికారి సైదులు, జిల్లా విద్యా ప్లానింగ్ అధికారి సతీష్, ఎఫ్ ఎల్ ఎన్ జిల్లా పరిశీలకుడు కార్తీక్, బొమ్మనపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్, టీచర్ జర్పల పద్మ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

**జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్...**



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ అన్నారు. ఈ సందర్భంగా టేకులపల్లి మండల కేంద్రంలోని తుడుందెబ్బ ఏరియాలో సందర్శించి, ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకొని రోడ్డు,ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని వారికి హామీ ఇవ్వటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈది గణేష్, రెడ్యానాయక్, బానోతు రవి, సుదీప్,సాయి,శివాజీ, ఇతర నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యం కోసం ధ్యానం చేయాలి

**ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకలు..**



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలంటే ప్రతి ఒక్కరూ ప్రతి రోజు ధ్యానం చేయాలని మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జైరామ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో క్రమశిక్షణగా ధ్యానం చేయించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి డిసెంబర్ 21వ తేదీన ఇటీవల ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ప్రకటించడంతో పాఠశాలలో వేడుకలు చేశామన్నారు. విద్యార్థులకు ధ్యానం వలన జ్ఞాపకశక్తి పెరుగుతుందని, మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీ చైర్ పర్సన్ సీత, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, సునంద రెడ్డి, బాబూరావు, మోతీలాల్, మీరా, విజయ్, సరిత, రాజ్యలక్ష్మి, సుశీల, ప్రమీల రాణి, వసంత, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేసేది ఎప్పుడు?

**ఎమ్మార్సీ తాళాలు తీసేది ఎప్పుడు??**

**మూతపడ్డ మండల విద్యా వనరుల కేంద్రం**




**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** గత 15 రోజులుగా సమగ్ర శిక్షణ ఉద్యోగులు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని సమ్మె చేస్తున్నారు. సమ్మెలో భాగంగా జీవో కాపీ వచ్చేవరకు విధుల్లో చేరేది లేదని మండల విద్యా వనరుల కేంద్రానికి తాళం వేసి 13 రోజులుగా పూర్తి స్థాయిలో సమ్మెకు దిగారు. అయినా ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాలేదని ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన మాట ప్రకారం అందరినీ రెగ్యులర్ చేయాలని గుండాల మండల విద్యావనరుల కేంద్రంలోని ఉద్యోగులు డిమాండ్ చేశారు. లేదంటే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని వారు అన్నారు. ఇప్పటికీ ప్రభుత్వం మీద తమకు పూర్తి నమ్మకం ఉందని , గౌరవ ముఖ్యమంత్రి వెంటనే చొరవ తీసుకొని తమ బతుకుల్లో, జీవితాల్లో వెలుగు నింపుతారని ఆశిస్తున్నామని వారు కోరుతున్నారు.

# 90 శాతం రాయితీపై సోలార్ ప్లాంట్ ఏర్పాటు



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** ప్రభుత్వం 90 శాతం రాయితీపై సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించిందని ఆసక్తిగల రైతులు ముందుకు రావాలని చంద్రుగొండ తహశీల్దార్ బి సంధ్యారాణి కోరారు. శనివారం చంద్రుగొండ రెవెన్యూ కార్యాలయంలో జరిగిన మండల స్థాయి అధికారుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ చంద్రుగొండ మండలంలోని మద్దుకూరు, పోకలగూడెం, చంద్రుగొండ లోని విద్యుత్ ఉపకేంద్రాలకు మూడు కిలోమీటర్ల పరిధిలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందన్నారు. రైతులకు నాలుగు ఎకరాలు పట్టా భూమి ఉంటే ప్రభుత్వం రూ 4 కోట్ల విలువైన సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవచ్చన్నారు రూ 3 కోట్ల ప్రభుత్వం రాయితీగా ఇస్తుందని, రైతు రూ 40 లక్షలు భాగస్వామ్యంగా చెల్లించాలన్నారు. సోలార్ ప్లాట్ ద్వారా వచ్చే విద్యుత్ ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేస్తుందన్నారు. ఆసక్తి గల రైతులు విద్యుత్ శాఖ ఏఈ, తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఏఈ ఎంఎల్ నరసింహారావు, మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్, డిప్యూటీ తహశీల్దార్ ఎల్ ప్రసన్న, ఏపిఎం సంతోష్, ఎఫ్ ఆర్ వో సిహెచ్ ఎల్లయ్య, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎస్కే అక్బర్ బాబా, తదితరులు పాల్గొన్నారు.

# నిర్వాసితులసమస్యలపైపోరాటాలుఉద్ధృతం చేస్తాం

**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)–** టేకులపల్లి మండలంలో సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని, కోయగూడెం ఓసీ నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం, జాతీయ రహదారి విస్తరణ లో ఇండ్లు, భూములు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ సిపిఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేయాలని సిపిఎం మహాసభ తీర్మానించిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ శనివారము తెలిపారు. సిపిఎం జిల్లా మహాసభలలో ఈసం నరసింహారావు, కదుదుల వీరన్న, పూనెం చంద్రశేఖర్, కుంజ రమేష్ లు ప్రతినిధులుగా పాల్గొన్నారని తెలిపారు.




# ఇందిరమ్మ సర్వేను పకడ్బందీగా తప్పులు లేకుండా నమోదు చేయాలి :డీఎల్పీఓ సుధీర్ కుమార్



**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)** – ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పగడ్బందీగా ఎలాంటి తప్పులు లేకుండా యాప్ లో నమోదు చేయాలని డి ఎల్ పి ఓ సుధీర్ కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని దుగినేపల్లి, సీతంపేట గ్రామపంచాయతీలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించారు. ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి వారి ఆర్థిక స్థితిగతులు, ఖాళీ స్థలం వివరాలు పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మొదటి విడతలో అందే విధంగా చూడాలని తెలిపారు. గ్రామంలో పలువురి ఇళ్లకు వెళ్లి సర్వే తీరును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు. ఒక్క దరఖాస్తును వదలకుండా సర్వే చేయాలని ఆదేశించారు. అనంతరం దుగేపల్లి గ్రామపంచాయతీని పరిశీలించి అక్కడ గల పలు రికార్డులను పరిశీలించారు. కారోబార్లతో డిఎల్పిఓ స్వయంగా మాట్లాడారు. శానిటేషన్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, సెక్రటరీలు సంధ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మోడల్ ఇంటికి భూమి పూజ




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఇందిరమ్మ మోడల్ ఇంటికి ఈనెల 23న ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య భూ పూజ చేస్తారని శనివారం మండల తాసిల్దార్ నాగ భవాని తెలిపారు. మండలంలోని 36 గ్రామపంచాయతీలలో ని ప్రజలు ప్రజా పాలనలో చేసుకున్న దరఖాస్తు మేరకు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపిక చేసిన వారికి ఇండ్లు మంజూరు చేస్తారన్నారు. ప్రజల గమనించాలని కోరారు. మండల పరిధిలోని మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,ప్లేట్లు అందించిన ఆరెం దంపతులు



### పాఠశాల విద్యార్థులకు భోజన ఏర్పాట్లు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని ఒంటి గుడిసె గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు ఆరెం రామయ్య, ఏన్కూర్ మాజీ ఎంపీపీ ఆరెం వరలక్ష్మి దంపతులు పాఠ్యపుస్తకాలు,పెన్నులు,భోజన ప్లేట్లు,గ్లాసులు అందజేశారు. శనివారం ఒంటి గుడిసె గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఒక్కరోజు భోజన సదుపాయాలను ఆరెం దంపతులు ఏర్పాటు చేశారు.సుమారు 20 మంది విద్యార్థులకు చదువుకు అవసరమైన వస్తువులను అందించారు.ప్రభుత్వ పాఠశాల లను బలోపేతం చేసేందుకు ఆరెం దంపతులు తమవంతు పలు సేవ స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురుకి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సకినాల రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంబాబు, గ్రామస్తులు ఆరెం వెంకటేశ్వర్లు, పూణెం వీరస్వామి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఔదార్యం చాటుకున్న కిరణ్ మెగా ఈవెంట్స్ ఆర్గనైజర్



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం పట్టణపరిధిలోని ఫుట్ పాత్ పై దుర్భర జీవనం సాగిస్తున్న రాంబాబు అనే వ్యక్తి కాళ్ళకు ఇన్ఫెక్షన్ వల్ల ప్రాణాపాయ స్థితి ఏర్పడింది. ఈ క్రమంలో కిరణ్ మెగా ఈవెంట్స్ ఆర్గనైజర్ గండికోట కిరణ్ కుమార్ శ్రీ ఉషా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యునికి రాంబాబు పరిస్థితి వివరించి ప్రాథమిక చికిత్స చేపించారు. అంటే కాకుండా నెలకు సరిపడా ఖరీదైన మందులను ఉచితంగా అందజేసి తన ఔదార్యం చాటుకున్నారు.ఉచితంగా ప్రాథమిక వైద్య చికిత్స అందించిన శ్రీ ఉషా మల్టీ స్పెషాలిటీ వైద్యునికి ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఇలాంటి దీన స్థితిలో ఉన్న వారిని ఆదుకోవడానికి , మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం దృష్టి సారించాలని కిరణ్ కుమార్ గండికోట కోరారు.ఐ

## షార్ట్ పుట్ డిస్కస్ షోలో ప్రథమ బహుమతి కైవసం రియాజ్



**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** శ్రీ రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం మొదటి సంవత్సరం చదువుతున్న ఎస్ కే రియాజ్ జిల్లాస్థాయి సీఎం కప్పు పోటీలో భాగంగా అథ్లెటిక్ అంశంలో షార్ట్ పుట్ డిస్కస్ షోలో రెండు బంగారు పథకాలను సాధించారు. కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే వనిజ వైస్ ప్రిన్సిపాల్ పూర్ణచందర్రావు ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి వెంకన్న అభినందించారు. ఈ కార్యక్రమంలో జ్ఞాపకాలు వెంకట్, మధు, విద్యా, ప్రవీణ, అనురాధ, అనిత, అంజనీ దేవి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుడికి ఆర్థిక సహాయం అందజేత



**కరకగూడెం, సూర్య (మేజర్న్యూస్) –** మండలంలోని చిరుమల్ల గ్రామానికి చెందిన దోమల రమేష్ (గ్రామీణ వైద్యులు) ఇటీవలే ఆయన కుమారుడు మరణించారు . విషయం తెలుసుకున్న తోటి గ్రామీణ వైద్యులు దశాదిన కర్మలకు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రఫీ, ఉపాధ్యక్షులు సొందుపాష , సభ్యులు రాజు, కోటి, విజయ్, శ్రీను ,వెంకన్న, రవి,రమేష్, లింగయ్య , రామ లింగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా జూనియర్ కబడ్డీ బాలుర జట్టు ఎంపిక





**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరగబోయే 50 వ అంతర రాష్ట్ర జూనియర్ బాలుర కబడ్డీ టోర్నమెంట్ కి 15 మందితో కూడిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాలుర జట్టును ఎంపిక చేశారు. ఈ సెలక్షన్ కి జిల్లా నలుమూలల నుండి 100 పైగా క్రీడాకారులు హాజరు అవ్వగా వారిలో అత్యుత్తమ్మ ప్రతిభ కనబరిచిన 15 మంది క్రీడాకారులను ఎంపిక చేశారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్న కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్ వారికి స్పోర్ట్స్ మెటీరియల్ అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చీకటి కార్తీక్ మాట్లాడుతు క్రమశిక్షణ, అంకిత భావం కలిగి ఉంటే క్రీడల్లో రాణిస్తారని, రాష్ట్ర స్థాయిలో రాణించి జిల్లా పేరు నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ చీకటి కార్తీక్, ఐఎన్టియూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ప్రధాన కార్యదర్శి కె స్వాతిముత్యం, కోశాధికారి కూరాకుల నరేష్, సహాయ కార్యదర్శి ఈ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా బిఎంఎస్ ను కార్మిక సంఘం





### దేశ వ్యాప్తంగా ప్రథమ స్థానంలో నిలిచిన బిఎంఎస్

### 70 వసంతాలు పూర్తి చేసుకున్న బిఎంఎస్

### ఘనంగా కార్మిక సంపర్క్ అభియాన్

### బిఎంఎస్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి రామ్మోహన్, మాధవ నాయక్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) –** భారతీయ మజ్దూర్ సంఘ్ 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని పరిశ్రమలలో, సంఘటిత, అసంఘటిత కార్మికులు పెద్దఎత్తున కార్మిక సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాత్రి కొత్తగూడెం బి. ఏం. ఎస్ కార్యాలయం లో బిఎంఎస్ కార్యకర్తల సమావేశం సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్, కార్పొరేట్ ఉపాధ్యక్షులు జీవి. కృష్ణా రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో బి. ఏం. ఎస్ రాష్ట్ర సంఘటన కార్యదర్శి, రామ్మోహన్, ఏబికేఎంఎస్, బిఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1955 జూలై 23న దత్తోపంత్ తెంగ్డి భారతీయ మజ్దూర్ సంఘ్ ను స్థాపించారని తెలిపారు. కార్మికుల సంక్షేమం, పరిశ్రమ ప్రగతి, దేశాభివృద్ధి, జాతీయవాద కార్మిక సంఘంగా రాజకీయాలకతీతంగా బిఎంఎస్ ను కార్మిక సంఘంగా తీర్చిదిద్దారన్నారు. నేడు బిఎంఎస్ దేశంలోనే మొదటి స్థానంలో ఉండడం కాకుండా అన్ని రంగాలలో కార్మికుల శ్రేయస్సు కోసం పాటుపడుతుందని పేర్కొనారు. కార్మికులలో దేశభక్తి నిర్మాణం చేస్తూ, దేశం కోసం పని చేస్తాం తగిన వేతనం సాధిస్తామనే నినాదంతో కార్మికులను ఏకం చేస్తూ, బోనస్, పెన్షన్, కరువు భత్యం, తగిన జీతభత్యాలు, సంక్షేమ, సామాజిక భద్రత తదితర కార్మిక ప్రయోజనాల కోసం నిస్వార్ధంగా పోరాటం చేసి సాధించిన ఘనత బిఎంఎస్ సంఘానిదేనన్నారు. బిఎంఎస్ జాతీయ నాయకులు కోల్ సెక్టార్ ఇన్చార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో దేశంలోని బొగ్గు గని కార్మికులకు చారిత్రాత్మకమైన 11వ వేతన ఒప్పందం జరిగిందని, బొగ్గు కంపనీల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కోవిడ్ తో చనిపోయిన కార్మికుల వారి కుటుంబాలకు రూ 15 లక్షల ఆర్థిక సహాయం సాదించిన ఘనత లక్ష్మారెడ్డి దని పేర్కొనారు. వారి న్యాయకత్వంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హైపవర్ కమిటీ వేతనాలు, సామాజిక భద్రత కోసం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ సంధర్బంగా అసంఘటిత కార్మికులు ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ , ఆటో డ్రైవర్స్ సమస్యల పైన దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలియజేశారు. బిఎంఎస్ ని బలోపేతం చేయడానికి కార్యకర్తలు అందరూ సమిష్టిగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.అనంతరం గోదావరిఖని లో ఫిబ్రవరి 22 , 23 తేదీల్లో జరిగే ఏబికేఎంఎస్ త్రైవార్షిక మహాసభల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్ ను విడదల చేశారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ముఖ్య సంఘటన కార్యదర్శి టి. ఎస్. పవన్ కుమార్, వేంకట రెడ్డి, మారేపల్లి శ్రీనివాస్, బి సుందర్ రావు, టి.నరేందర్ బాబు, కాసర్ల మోహన్, ఏ.ఠాగూర్, అల్లి ప్రకాష్, శివకుమార్, చంద్రశేఖర్, బి. రవి, రంజిత్, వడ్డీకాసులు, రాజలింగు, నాగేశ్వరావు, దొడ్డి నిర్మల, రాకేష్, రాజేష్, బండారి వేణు, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు



**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** ప్రపంచ ప్రఖ్యాత భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ గా 137వ జయంతి వేడుకలు శ్రీరామచంద్ర ప్రభుత్వ ఆర్ట్స్అండ్ సైన్స్ కాలేజ్ కొత్తగూడెంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వనజ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ కడు పేదరికంలో జన్మించినప్పటికీ డిగ్రీ పట్టా లేకపోయినా గణితం పట్ల అతనికి ఉన్న అపార జ్ఞానం వలన కేంబ్రిడ్జి యూనివర్సిటీ లండన్ లో పరిశోధనలు చేసి అతిపిన్న వయసులోనే ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీకి ఎన్నికయ్యారని, ప్రపంచం నలుమూలల భారత కీర్తి పతాకాన్ని ఎగరవేశారని తెలిపారు. యువత రామానుజన్ ను ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ఆత్మస్థైర్యంతో లక్ష్యం వైపు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. పూర్ణచందర్ , గణిత విభాగాధిపతి అనురాధ , తెలుగు విభాగాధిపతి డాక్టర్ విద్యాప్రవీణ,ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి. వెంకన్న, డాక్టర్ అనిత , డాక్టర్ మధు, అంజని అరుణ, శ్రీలత , వెంకట్ లక్ష్మీనారాయణ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం మిఠాయిలు పంచారు.

# 2 రోజు సీఆర్టిల సమ్మెకు మద్దతు తెలిపిన పలు సంఘ నాయకులు

### గిరిజన ఆదివాసీ కాంట్రాక్టు ఉపాధ్యాయుల గోడును ఆలకించేదెవరు

### గత ప్రభుత్వంలో అన్యాయం.. ప్రజా ప్రభుత్వంలోనైనా న్యాయం జరిగేనా

**భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్)** – ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న ఆరు నెలల జీతాలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ సీఆర్టీలు చేస్తున్న సమ్మె 2 రోజుకు చేరుకుంది. ఐటీడీఏ ముందు ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న 2 వ రోజు సమ్మెలో ఉపాధ్యాయ సంఘ నాయకులు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిఆర్టి ఉపాధ్యాయుల డిమాండ్ లైన రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 2100 మంది ఏదైనా ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు రెసిడెన్షియల్ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ వర్తింపచేసి, 61 సంవత్సరాలతో కూడిన ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలను చెల్లించాలని, అర్హత కలిగిన వారిని రెగ్యులరైజేషన్ చేయాలని, గత 6 నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు



రెసిడెన్సీయల్ ఉపాధ్యాయ సమ్మెకు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, టిపిఆర్టీయూ వ్యవస్థాపకులు టిపిపిఎస్సి అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, జాక్టో ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్, టిపిఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వర్లు, రవి, టిపిటిఎఫ్ మాస పత్రిక సంపాదకులు మునిగడప రామాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి బి రాజు గిరిజన సంక్షేమ శాఖ గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ రాష్ట్ర సభ్యులు రామారావు, బద్రు, నరసింహారావు, రవి యూటీఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, బహుజన పార్టీ జిల్లా అధ్యక్షులు, వివిధ కుల సంఘాల నాయకులు ఉద్యోగ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

# తెలంగాణకు తలమానికం "సింగరేణి" గనులు





### సిరులు కురిపిస్తున్న నల్ల బంగారం

### నూతన ఒరవడితో బొగ్గు ఉత్పత్తి

### సింగరేణిలో లేని విధానం కేవోసీలో సర్ఫేస్ మైనర్

### ఉత్పత్తి లక్ష్యాలు సాధిస్తున్న సింగరేణి

### కార్మిక సంక్షేమానికి పెద్దపీట

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)**– తెలంగాణ రాష్ట్రానికి తలమానికం సింగరేణి గనులు. దానికి పుట్టినిల్లు ఇల్లెందు. 1871లో జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన డాక్టర్ విలియం కింగ్ జిల్లాలోని ఇల్లెందు ప్రాంతంలో తొలిసారిగాబొగ్గు నిక్షేపాలను కనుగొన్నారు. అనంతరం ఈ ప్రాంతంలోనే మొట్ట మొదటి సారిగా 1886లో ది హైదరాబాద్ (డక్కన్) కంపెనీ లిమిటెడ్ ప్రారంభించారు. 1889లో బొగ్గు ఉత్పత్తిని ఇక్కడ ప్రారంభించారు. ఆ తర్వాత 1920 డిసెంబర్ 23న 'సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్'గా ఆవిర్భవించింది.1960 నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి భాగస్వామ్యంతో సింగరేణి నడుస్తుంది. పూర్వపు ఖమ్మం, కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో విస్తరించింది. 29 భూగర్భ గనులు, 19 ఉపరితలగనులు, సుమారుగా 50 వేల మంది కార్మికులతో ముందుకు సాగుతోంది. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగుతూ..పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సింగరేణి సొంతం చేసుకుంటుంది. ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటూ సింగరేణి సంస్థ లాభాలు పొందుతూ ముందుకు సాగుతుంది. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో కార్మికుల సంఖ్యను కుదిస్తూ వస్తుంది. యంత్రాల సంఖ్య పెరిగి నూతన ఒరవడిని కొనసాగిస్తుంది. పూర్వ ఖమ్మం జిల్లాలో ప్రారంభమైన ఈ గనులు 2000 సంవత్సరానికి ముందు అనేక ఆటుపోట్లను ఎదుర్కొంది. అనంతరం చేపట్టిన పలు సంస్కరణల వల్ల ప్రస్తుతం లాభాలబాటలోకి పయనం కొనసాగిస్తూ వస్తుంది. 1983లో మొట్టమొదటిసారిగా ఉపరితలగనులకు శ్రీకారం చుట్టింది. దానికి కూడా ఇల్లెందులోనే ప్రారంభించింది. ప్రస్తుతం సింగరేణి సంస్థ పరిధిలో మొత్తం 19 ఉపరితల గనులు ద్వారా బొగ్గు ఉత్పత్తి చేస్తుంది. బొగ్గు వేగం పెంచేందుకు ఆస్ట్రేలియా టెక్నాలజీతో రూపొందించిన సర్ఫేస్మనర్ను టేకులపల్లి మండలంలో వోయగూడెం ఉపరితలగనిలో 2002లో ప్రవేశపెట్టింది. దానితో ఆ గని నుంచి రూ. కోట్ల లాభాలను గడిస్తుంది. తక్కువ మంది కార్మికులు ఎక్కువ బొగ్గు ఉత్పత్తి చేస్తూ తమ రీతిని మార్పు చేసుకుంది.

### భూగర్భ గనుల్లోనూ యంత్రాల వినియోగం..

భూగర్భ గనుల్లో కార్మికులకు నడకభారం తగ్గించేందుకు 1990లో యాజమాన్యం మ్యాన్రైడింగ్ సిస్టంను ప్రవేశపెట్టింది. ప్రస్తుతం సింగరేణి వ్యాప్తంగా ఉన్న భూగర్భ గనుల్లో ఈ విధానం -అమలు చేసి కార్మికులకు భారం తగ్గించింది. అధిక ఉత్పత్తి కోసం 1982లో ఎసీఎల్ యంత్రాలను, 1985లో లాంగ్ వాల్ ప్రాజెక్ట్ (ధైనా టెక్నాలజీ)ని ప్రవేశపెట్టింది. లాంగ్వాల్ ప్రయోగం కొత్తగూడెం ఏరియాలోని 7వ షాఫ్ట్ గనిలో సఫలీకృతం కావడంతో ప్రస్తుతం అడ్రియాలలో అదే పద్ధతిలో ఉత్పత్తి చేస్తుంది. దక్షిణాఫ్రికా టెక్నాలజీ ద్వారా రూపొందించిన వంటిన్యూయస్ మైనర్ ను కూడా సింగరేణి వినియోగిస్తుంది.

### లక్ష్యాలను అధిగమించేందుకు ఏటేటా ప్రణాళికలు..

సెంగరేణి సంస్థ ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు ఏటేటా ప్రణాళికలు రచిస్తుంది. గత ఆర్థిక సంవత్సరంలో 66 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించింది. బొగ్గు ఉత్పత్తితోపాటు విద్యుత్తు ఉత్పత్తి రంగంలో కూడా అడుగుపెట్టి అందులోనూ విజయం సాధించింది. ఆదిలాబాద్ జిల్లా జైపూర్లో 1200(2/600) మెగావాట్ల సామర్థ్యంతో రాష్ట్రానికి విద్యుత్తు వెలుగులను అందిస్తుంది. అక్కడే మరో యూనిట్ కూడా నిర్మించారు. మరో అడుగు ముందుకు వేసి సోలార్ విద్యుత్తు ఉత్పత్తి దిశగా కూడా వడివడిగా అడుగులు వేస్తుంది. సింగరేణి చేపడుతున్న పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బయ్యారం ఉక్కు పరిశ్రమకు కావాల్సిన ముడి సరుకును వెలికి తీసేందుకు ముందస్తు సర్వేల పనులను కూడా సింగరేణికి అప్పగించడం గమనార్హం. అలాంటి సింగరేణి సంస్థ నేడు ఆవిర్భావ వేడుకలను ఆయా ఏరియాల్లో ఘనంగా జరుపుకోనుంది.సింగరేణి బ్లాక్ ప్రవేటుకు అప్పచెప్పేందుకు కేంద్రం నిర్ణయంతో సింగరేణిలో కొంత నిరుత్సాహం ఏర్పడింది. దింతో గుర్తింపు సంఘంతో పాటు వివిధ కార్మిక సంఘాలు ఆందోళనలకు దిగాయి. సింగరేణి ద్వారా గనుల నిర్వహణ చేయాలని వివిధ కార్మిక సంఘాలు నాయకులు, కార్మికులు కోరుతున్నారు.

# హ్యూమానిటీ వాక్‌లో పాల్గొన్న దరిపల్లి(డేర్) వాణి విద్యార్థులు




**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)**– ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ఆధ్యాత్మిక విశ్వ గురువు సైంటిఫిక్ సెయింట్ శ్రీశ్రీశ్రీ గురు విశ్వ స్ఫూర్తి దివ్య ఆశీస్సులతో నిర్వహించిన హ్యూమానిటీ వాక్ లో దరిపల్లి విద్యాసంస్థలలో భాగమైన దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, డేర్ పాలిటెక్నిక్ కళాశాల, వాణి ఐటిఐ కళాశాల స్టాఫ్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా యోగా ఆవశ్యకత గురించి ప్రజలకు జేఎన్టీయూహెచ్ నేషనల్ సర్వీస్ స్కీమ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ హ్యూమానిటీ వాక్ ఆర్టిఏ ఆఫీస్ నుంచి ఖమ్మం నగర కార్పొరేషన్, ఉపేంద్రయ్య నగర్, ఎస్ ఆర్ ఎన్ బి జి ఎన్ ఆర్ కళాశాల వరకు స్వచ్ఛందంగా నడిచి యోగ ఆవశ్యకతను అందరికీ తెలియజేశారు.ఈ సందర్భంగా కళాశాల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ దరిపల్లి అనంతరాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ ద్వారా ఇలాంటి అవగాహన కార్యక్రమం నిజంగా శుభ పరిణామం అని, ఇంటి నుంచే ప్రతి ఒక్కరు యోగా సాధన చేసే విధంగా అందరికీ అవకాశం కలగజేసుకొని తద్వారా మంచిని అలవర్చుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కానుగల రాధాకృష్ణ, రిటైర్డ్ మెడికల్ ఆఫీసర్ ప్రభాకర్ రావు, రామారావు, కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ డాక్టర్ శిరీష, ఎన్సిసి కోఆర్డినేటర్ రవి, ఎన్ఎస్ఎస్ మరియు యుబిఏ కోఆర్డినేటర్ నవీన్, వివిధ విభాగాల అధిపతులు రవికుమార్, పుల్లయ్య, లక్ష్మణ్, యుగేందర్, త్రివేణి, కళ్యాణ్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ నూతన కమిటీ అధ్యక్షుడిగా దేవా ఎన్నిక



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)** – కొత్తగూడెం సర్కిల్ రీజినల్ బాడీకి నూతన కమిటీని ఎన్నికోవడం జరిగింది. శనివారం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో అధ్యక్షులుగా ఏడిఈ కోటేశ్వరావు, గౌరవ సలహాదారులుగా ఏడిఈ కిరణ్ కుమార్, ఏడిఈ రాంబాబు, ఎల్ఐ వెంకట్ రామ్, ఏఈ రీజినల్ ప్రెసిడెంట్ దేవ , రీజనల్ సెక్రెటరీగా ఎఫ్ ఎం ఆదినారాయణ , వర్కింగ్ ప్రెసిడెంట్లుగా రామకృష్ణ ఎల్ఐ, కిషన్ ఏఈ , శంకర్ ఎల్ఐ , ట్రెజరర్ గా గౌతమ్ సబ్ ఇంజనీర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కొత్తగూడెం డివిజన్ ప్రెసిడెంట్ గా జరుపుల రాజేందర్ ఆర్టిజన్ గ్రేడ్ 2 గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక కార్యక్రమాన్ని ప్రిసైడింగ్ ఆఫీసర్లుగా రాందాస్ ఏడిఈ, ఉపేందర్ ఎల్ఐ లు అధ్యక్షత వహించారు.

# ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుక



**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)** మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకను ఘనంగా నిర్వహించారు. వెంగన్నపాలెం గ్రామంలోని వైయస్ జగన్మోహన్ రెడ్డి అభిమానులు ఏర్పాటు చేసిన కేకును జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి కట్ చేసారు. అభిమానులు బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకొని జగన్మోహన్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుద్దుకూరి నరసింహారావు, శిరంశెట్టి భూపతిరావు, దూపాటి వెంకటరాజు, రామరాజు, సిమకుర్తి నరేష్, లకావత్ వీరన్న, చంద్రగిరి నరసింహారావు, శ్రీకాంత్,గుంటక నరసింహారావు, దుద్దుకూరి పెద్ద వెంకటేశ్వర్లు, కత్తి వెంకటేష్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షాను పదవి నుండి సస్పెండ్ చేయాలి

**కరిష రత్నకుమారి**



**లక్ష్మీదేవి పల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని అవమానించిన అమీత్ షా ను వెంటనే పదవి నుండి సస్పెండ్ చేయాలని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కరిష రత్నకుమారి డిమాండ్ చేసారు. శనివారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంటులో రాజ్యాంగం పై చర్చ సందర్భంగా అవమానించేలా మాట్లాడటం బాధాకరమన్నారు. అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా బహిరంగ క్షమాపణలు చెప్పి పదవి నుండి తప్పుకోవాలని డిమాండ్ చేసారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ దే దేవుడు అలాంటి దేవుని అవమానించిన ఎంతటి వారినైనా క్షమించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేదిని లక్ష్మి, షమీమ్,శోభ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 23న సింగరేణి దినోత్సవ వేడుకలు

**జీఎం కె.శ్రీనివాస రావు**



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** ఈనెల 23 వ తేదీన కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో అంగరంగ వైభవంగా సింగరేణి సంస్థ 136 ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుకలను నిర్వహించనున్నట్లు జీఎం(పర్సనల్) వెల్ఫేర్,ఆర్‌సి కే.శ్రీనివాస రావు తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ హాజరౌతారని, ఈ వేడుకలలో పాల్గొనే ప్రముఖ సినీ, టీవి కళాకారుల ప్రదర్శనల గోడ పత్రికనుసింగరేణి ప్రధాన కార్యాలయ హెచ్‌ఆర్‌డి కాన్ఫరెన్స్ హాల్ లో ఆవిష్కరించారు.సింగరేణి దినోత్సవ వేడుకలలో సింగరేణీయులు వారికుటుంబ సభ్యులు, పట్టణ పరిసర ప్రాంత వాసులు అందరూ పాల్గొని ఆనందించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమములో జీఎం(పర్సనల్) వెల్ఫేర్, ఆర్‌సి కే.శ్రీనివాస రావు, డిజిఎం(పర్సనల్) ఐఆర్ వింగ్ కే.అజయ్ కుమార్, డీజీఎం (పర్సనల్) వెల్ఫేర్ జి.రాజేంద్ర ప్రసాద్, డిప్యూటీ.పిఎం జి.కె.కిరణ్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, వెల్ఫేర్ పిఎ కే .వరప్రసాద రావు, స్పోర్ట్స్ సూపర్ వైజర్లు ఎంసి .పోస్నెట్, సేవా కో-ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ డిపార్ట్మెంట్‌లోని సమస్యలను పరిష్కరించండి

**ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్**



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కొత్తగూడెం ఏరియా సెక్యూరిటీ డిపార్ట్మెంట్ లోని సమస్యలను పరిష్కరించాలని ఐఎన్టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ సమక్షంలో ఎస్అండ్ పి సి పిట్ సెక్రెటరీ మోహన్ రెడ్డి, ఐఎన్‌టియుసి పిట్ కమిటీ ఆధ్వర్యంలో ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాసరావు ని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం రజాక్ మాట్లాడుతూ డస్ట్ లేవకుండా తరచుగా వాటర్ స్ప్రేయింగ్ చేయించాలని , ముఖ్యమైన చెక్ పోస్టులలోసీసీలను ఏర్పాటు చేయాలని .ఏరియా వర్క్ షాప్ లో ఉదయం షిఫ్ట్ లో ఒక సెక్యూరిటీ గార్డ్ పనిచేయడం వలన ఇబ్బంది కలుగుతుందని వివరించారు. అదేవిధంగా అదనంగా మొదటి షిఫ్ట్ లో ఒక సెక్యూరిటీ గార్డ్ ని నియమించాలని, సమయానికి నాణ్యమైన డ్రెస్ మెటీరియల్ అందించాలని,అలాగే మ్యూచువల్ షిఫ్ట్ చేంజ్ లు చేయాలని కోరారు. సమస్యల పై సెక్యూరిటీ ఆఫీసర్ సానుకూలంగా పరిశీలించి ఆ పనులు అయ్యేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, సెంట్రల్ కమిటీ సభ్యులు సకినాల సమ్మయ్య, ఎస్ అండ్ పిసి పిట్ కమిటీ సభ్యులు డి వీరస్వామి, పి లెనిన్ బాబు, జి రమేష్ బాబు, ఎస్కే గౌస్, కే సంపత్ ,ఏ జనార్ధన్, పి విజయ్ ,సీతారాం, ఆర్కే త్రిపాటి, వి సురేష్, కె నవీన్ , జూనియర్ ఇన్స్పెక్టర్ రాజయ్య జమేదార్ నారాయణమూర్తి , సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# పీవీకే 5గనిలో సెమీ క్రిస్టమస్ వేడుకలు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** క్రిస్టియన్ సోదరుల ఆధ్వర్యంలో పీవికే 5గనిలో సెమీ క్రిస్టమస్ వేడుకలు జరిగినవి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏజెంట్ రవీందర్, మేనేజర్ శ్యామ్ ప్రసాద్, ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్,ముఖ్య ప్రసంగికులుగా సామ్యూల్ సుధాకర్ హాజరైయ్యారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ యేసు క్రీస్తు పుట్టిన రోజు ను నిర్వహించడం గొప్ప సాంప్రదాయమని, దసరా, రంజాన్, క్రిస్మస్ పండగల సందర్భంగా సమిష్టి కృషితో సంతోషంగా పాలుపంచుకొని, భిన్నత్వంలో ఏకత్వం లాగా భారతదేశ సంప్రదాయాన్ని అద్దం పట్టేలాగా ఉంటుందన్నారు. మ్యాన్ రైడింగ్ నందు మొదటి బహుమతి రావడానికి కృషిచేసిన కార్మికులు సూపర్వైజర్లు అధికారులను అభినందిస్తూ, రాబోయే కాలంలో ఇదేస్ఫూర్తిని కనపరచాలని, అందరికీ మంచి జరగాలని, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టీ యు సి నుండి చిలక రాజయ్య, ఏ ఐ టీ యు సి నుండి సాయి పవన్, హెచ్ ఎం ఎస్ నుండి ఆసిఫ్, అధికారులు సేఫ్టీ ఆఫీసర్ కిషోర్, పిట్ ఇంజనీర్ శ్రీనివాస్, సురేష్, కార్యక్రమ నిర్వాకులు సైమన్, మోహన్, విజయకుమార్, సాహుల్, బెనిడ్రిక్ శామ్యూల్,సంతోష్, శ్యామ్, కుమార్, ప్రేమ్, జోసెఫ్, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హెూమియో వైద్యులు గోపాలరావుకు ఘన సన్మానం

**పాతికేళ్ల వైద్య సేవలకు వీడ్కోలు**

**మాస్టర్ ఇ.కె సంస్థ ఆత్మీయ సమ్మేళనం**



**కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** మాస్టర్ ఇ. కె వైద్యాలయంలో ప్రముఖ హెూమియో వైద్యులు గోపాలరావు అందించిన సేవలు అనిర్వచనీయమని పలువురు పేర్కొన్నారు.కొత్తగూడెం లోనే మాస్టర్ ఇ. కె ఆధ్యాత్మిక సేవా సంస్థ నిర్వాహకులు అంబారుఖాన శ్రీధర గోపాలరావు, సంస్థ ప్రధాన కార్యాలయం విశాఖపట్నం వెళుతున్న సందర్భంగా శుక్రవారం రాత్రి ఆ సంస్థ సభ్యులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా మాస్టర్ ఆదేశానుసారం ఉచిత వైద్య సేవలను వేలాది మందికి అందించారని కొనియాడారు. కరోనా సమయంలో కూడా భయపడకుండా వైద్యం చేయడమే కాకుండా, సభ్యుల ఇండ్లకు సైతం వెళ్లి వైద్య సేవలు అందించారన్నారు. సంస్థ కోసం అనేక త్యాగాలు చేశారన్నారు. అనేక రకాల మొండి వ్యాధులను తగ్గించుకున్న వారు మాట్లాడుతూ కన్నీటిపర్యంతమయ్యారు. ఈ సందర్భంగా గోపాల్ రావు మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా సింగరేణి సంస్థలో ఉద్యోగం నెరపుకుంటూనే వైద్య సేవకు మాస్టర్ గారు కల్పించిన అవకాశాన్ని, కుటుంబ సభ్యుల సహకారంతో సద్వినియోగం చేసుకున్నానన్నారు. మాస్టర్ ఇ. కె ఆధ్యాత్మిక సంస్థ అభ్యున్నతికి కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మాస్టర్ పిలుపుమేరకు తాము విశాఖపట్నం వెళుతున్నట్టు చెప్తూ ఒకింత బావో ద్వేగానికి నిలోనయ్యారు. అనంతరం గోపాలరావు -పద్మిని దంపతులను శాలువాలతో సత్కరించి, పూలమాలలతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారిలో ఆవుల శ్రీకాంత్, కమల, సుబ్బారావు, మొక్కల వెంకటయ్య, సుగుణారావు, శ్రీనివాసరెడ్డి, పిచ్చయ్య, కోటేశ్వరరావు, నాగమణి, పద్మ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో వారి కుమారులు సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, మిత్ర బృందం సభ్యులు లత, శిరీష, సునీత,రమాదేవి, శోభారాణి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సభ్యులు అన్న ప్రసాదాలను స్వీకరించారు.

# నేడు హైదరాబాద్‌లో సేవాలాల్ బంజారా సంఘం పదోవ వార్షికోత్సవ మహాసభ

**లావుడియా ప్రసాద్ నాయక్**



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)** కొత్తగూడెం మండల కేంద్రంలో సేవాలాల్ బంజారా సంఘం సమావేశం నిర్వహించడ జరిగింది. ఈసమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లావుడియా ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ బంజారా సంఘం పదోవ వార్షికోత్సవ మహాసభ చలో హైదరాబాద్ సభను విజయవంతము చేయాలని పిలుపునిచ్చారు. సేవాలాల్ బంజారా సంఘం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 22 హైదరాబాద్ లో లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన్ భవన్ బాగ్‌లో భారీ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి సేవాలాల్ బంజారా సంఘం జిల్లా కమిటీ మండల కమిటీలు, గిరిజన గ్రామపంచాయితీ ప్రజలు, గిరిజన విద్యార్థి నాయకులు, గిరిజన తాండల నుండి నాయకులు, గిరిజన మేధావులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేవలాల్ బంజారా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సునావత్ రాంబాబు నాయక్ రాష్ట్ర నాయకులు తేజావత్ రవికుమార్ నాయక్ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బోడా శ్రీనివాస్ నాయక్ , పవన్ నాయక్ జిల్లా నాయకులు భూక్యా కుమార్ ,బానోత్ లక్ష్మణ్ నాయక్ గణేష్ నాయక్ ,శ్రీను నాయక్,సేవాలాల్ సేన జిల ఉపాధ్యాయుని బట్టు హుసేన్ నాయక్ సేవాలాల్ సేన సుజాత నగర్ మండల్ అధ్యక్షుడు ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో ముందస్తుగా జాతీయ గణిత దినోత్సవ సంబురాలు




**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలల ప్రాంగణములో శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. చిన్నారులు రూపొందించిన వర్కింగ్ మోడల్స్, స్కిట్స్ గణితము పై పిల్లలకు గల మక్కువను ప్రతిభింబించాయి.ఈ సందర్భంగా త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ గణితము పట్ల విద్యార్థిని, విద్యార్థులు ఆసక్తి కనబరిచి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, వై.వి.సురేష్ , వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య ఫాతిమా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.